జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | సోమవారం 19 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 250 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అమరావతికి మరో మణిహారం

- అమరావతి పరిసర ప్రాంతాల్లో సెమీ హై స్పీడ్ సబర్బన్ సర్క్యులర్ రైలు కోసం కసరత్తు
- ఈ ముఖ్యమైన ప్రాంతాలను కలుపుతూ ఒక మార్గాన్ని ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన సంగతి తెలిసిందే.
- "అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ లిమిటెడ్" ని ఈ సబర్బన్ రైలు సేవల కోసం సాధ్యాసాధ్యాలపై పూర్తి ప్రాజెక్ట్ నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశం




అమరావతి

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. అందులోభాగంగా అమరావతి పరిసర ప్రాంతాల్లో సెమీ హై స్పీడ్ సబర్బన్ సర్క్యులర్ రైలు కోసం కసరత్తు ప్రారంభమైంది. విజయవాడ - నంబూరు - అమరావతి - గుంటూరు - తెనాలి - విజయవాడ మధ్య ఈ సెమీ హై స్పీడ్ సర్క్యులర్ సబర్బన్ రైల్వే సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని.. తద్వారా ఈ ప్రాంతంలో కనెక్టివిటీతోపాటు ట్రాఫిక్ సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. - మిగతా3లో



## అఖిలపక్ష బృందంలో ఎంపీ పురందేశ్వరికి చోటు

- వివిధ పార్టీలకు చెందిన మొత్తం 59 మందితో ఏడు అఖిలపక్ష బృందాలను కేంద్రం ఏర్పాటు
- పాకిస్థాన్ కుతంత్రాలను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటు
- ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచదేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించిన సంగతి తెలిసిందే
- దేశానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం దక్కింది



## లష్కరే టాప్ టెర్రరిస్ట్ సైపుల్లా ఖలీద్ హతం

- పాకిస్థాన్‌లో ఖలీద్‌ను కాల్చిచంపిన గుర్తు తెలియని వ్యక్తులు
- 2006లో నాగపూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై దాడి ఘటనలో ఖలీద్ సూత్రధారి.
- నాగపూర్, రాంపూర్, బెంగుళూరు దాడుల్లో ఖలీద్ హస్తం



## బహిష్కరణ, తిరిగి పార్టీలోకి..

- మేనల్లుడికి తిరిగి కీలక బాధ్యతలు అప్పగించిన మాయావతి
- పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా నియమాకం
- ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు గత మార్చి 3న మాయావతి ప్రకటన

## పాకిస్థాన్‌కు నిధులతో పాటే 11 షరతులు కూడా విధించిన ఐఎంఎఫ్!



- పాకిస్థాన్‌కు బెయిలౌట్ కోసం ఐఎంఎఫ్ కొత్తగా 11 షరతులు
- భారత్-పాక్ ఉద్రిక్తతలు ఆర్థిక లక్ష్యాలకు చేటు అని ఐఎంఎఫ్ఆందోళన
- కొత్త బడ్జెట్‌కు పార్లమెంట్ ఆమోదం, విద్యుత్ సర్చార్జి పెంపు తప్పనిసరి
- వాడిన కార్ల దిగుమతిపై ఆంక్షల సడలింపునకు ఐఎంఎఫ్ సూచన
- రక్షణ బడ్జెట్ పెంపు, వ్యవసాయ ఆదాయ పన్ను అమలుకు ఆదేశం
- మొత్తం షరతుల సంఖ్య 50కి చేరిక

# వేరు వేరు ఘటనల్లో ఏడుగురు మృతి

- విజయనగరం జిల్లాలో నలుగురు మృతి
- వేర్వేరు ఘటనల్లో ఏడుగురు పిల్లల మృతిపై సీఎం చంద్రబాబు విచారం
- కుప్పం మండలంలో నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారుల మృతి
- విజయనగరం జిల్లాలో కారులో ఊపిరాడక నలుగురు మృతి
- ఈ ఘటనలు తనను తీవ్ర వేదనకు గురిచేశాయన్న చంద్రబాబు



చిత్తూరు/ విజయనగరం

విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో జరిగిన వేరు వేరు ఘటనల్లో ఏడుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేరోజు రెండు ప్రాంతాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఏకంగా ఏడుగురు పసిబిడ్డలు దూరమవ్వడం తనను తీవ్రంగా కలిచివేసిందని సీఎం అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం దేవరాజపురం గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు అడుకుంటూ నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి స్పందించారు. ఒకే కుటుంబానికి చెందిన పిల్లలు గౌతమి, శాలిని, అశ్విన్ నీటి కుంటలో దిగి ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డల మృతితో తీవ్ర శోకంలో ఉన్న వారి - మిగతా3లో



## ప్రతిపక్షాలు ఏకం కావాలి

- గవర్నర్ అధికారాలపై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలి
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్
- బీజేపీయేతర రాష్ట్రాల సీఎంలకు మే 17న లేఖలు

## "రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలు

- తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను
- క్షీణించిన శాంతిభద్రతలకు ఈ ఘటనే నిదర్శనమన్న జగన్
- రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన
- పోలీసులపై అధికార పార్టీ నేతల తీవ్ర ఒత్తిడి: జగన్ ఆరోపణ
- ఫిర్యాదుదారులపైనే ఎదురు కేసులు బనాయిస్తున్నారన్న జగన్



గుంటూరు

తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, దళితులు, బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "తిరుపతిలో ఇంజినీరింగ్ దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. - మిగతా3లో

## తెదేపా కార్యకర్తపై దాడి.. వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్టు

గుంటూరు

తెదేపా కార్యకర్త ఇసకపల్లి రాజుపై దాడి కేసులో వైకాపా నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన్ని తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గుంటూరు జిల్లా ఉద్దండరాయునిపాలెంలో శనివారం రాత్రి రాజుపై.. నందిగం సురేశ్, ఆయన సోదరుడు ప్రభు దాసు, బంధువులు దాడి చేశారు. దాడి ఘటనపై రాజు కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు.. పోలీసులు ఉద్దండరాయునిపాలెం వెళ్లి సురేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. శనివారం రాత్రి ఉద్దండరాయునిపాలెంలోకి వేగంగా కారు దూసుకొచ్చింది. కారు అతివేగంపై - మిగతా3లో



## ప్లాన్డ్.. ట్రెయిన్డ్.. ఎగ్జిక్యూటెడ్



- 'ఆపరేషన్ సిందూర్'పై సరికొత్త వీడియోను రిలీజ్ చేసిన సైన్యం
- సోషల్ మీడియాలో పశ్చిమ కమాండ్ వీడియో పోస్ట్
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్యే ఈ ఆపరేషన్
- మే 7న పాక్, పీవోకేలలో 9 ఉగ్ర స్థావరాలపై దాడి
- పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పాం: భారత సైన్యం

# పాకిస్థాన్‌కు నిధులతో పాటే 11 షరతులు కూడా విధించిన ఐఎంఎఫ్!

ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి మరోసారి షాకిచ్చింది. బెయిలౌట్ కార్యక్రమంలో భాగంగా తదుపరి విడత నిధుల విడుదల కోసం 11 కొత్త షరతులను విధించింది. అంతేకాకుండా, భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలు ఈ పథకం నిర్దేశించుకున్న ఆర్థిక, విదేశీ, సంస్కరణల లక్ష్యాలకు ప్రమాదం కలిగించవచ్చని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు ఒక మీడియా కథనం వెల్లడించింది. పాకిస్థాన్‌పై తాజాగా విధించిన షరతుల్లో రూ. 17.6 ట్రిలియన్ల కొత్త బడ్జెట్‌కు పార్లమెంట్ ఆమోదం పొందడం, విద్యుత్ బిల్లులపై రుణ సేవా సర్ చార్జిని పెంచడం, మూడేళ్లకు పైబడిన పాత కార్ల దిగుమతిపై ఆంక్షలను ఎత్తివేయడం వంటివి ఉన్నాయని 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' పత్రిక తెలిపింది. శనివారం ఐఎంఎఫ్ విడుదల చేసిన స్టాఫ్ లెవల్ నివేదికలో ఈ వివరాలు ఉన్నాయని పేర్కొంది. "భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే లేదా మరింత క్షీణిస్తే, కార్యక్రమ ఆర్థిక, విదేశీ, సంస్కరణల లక్ష్యాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది" అని ఐఎంఎఫ్ నివేదిక హెచ్చరించినట్లు పత్రిక వివరించింది. గత రెండు వారాల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయని, అయితే ఇప్పటివరకు మార్కెట్ స్పందన పెద్దగా లేదని, స్టాక్ మార్కెట్ ఇటీవలి లాభాలను నిలుపుకుందని, స్ప్రెడ్‌లు స్వల్పంగా పెరిగాయని నివేదిక పేర్కొంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్‌ను రూ. 2.414 ట్రిలియన్లుగా ఐఎంఎఫ్ నివేదిక చూపించింది. ఇది ప్రస్తుత బడ్జెట్ కంటే రూ. 252 బిలియన్లు (12%) అధికం. అయితే, ఈ నెల ప్రారంభంలో భారత్‌తో ఘర్షణల నేపథ్యంలో, ఐఎంఎఫ్ అంచనాలతో పోలిస్తే ప్రభుత్వం రూ. 2.5 ట్రిలియన్లకు పైగా (18% అధికం) కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ 11 కొత్త షరతులతో పాకిస్థాన్‌పై ఐఎంఎఫ్ విధించిన మొత్తం షరతుల సంఖ్య 50కి చేరిందని 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' నివేదించింది. "జూన్ 2025 చివరి నాటికి కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవడానికి ఐఎంఎఫ్ సిబ్బంది ఒప్పందానికి అనుగుణంగా 2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌కు పార్లమెంటరీ ఆమోదం" పొందాలనేది కొత్త షరతుల్లో ఒకటి. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, సమాఖ్య బడ్జెట్ మొత్తం రూ. 17.6 ట్రిలియన్లుగా ఉండనుండగా, ఇందులో అభివృద్ధి వ్యయం రూ. 1.07 ట్రిలియన్లుగా ఉంది. రాష్ట్రాలపై కూడా కొత్త షరతు విధించారు. దీని ప్రకారం నాలుగు సమాఖ్య యూనిట్లు (రాష్ట్రాలు) కొత్త వ్యవసాయ ఆదాయపు పన్ను చట్టాలను సమగ్ర ప్రణాళిక ద్వారా అమలు చేయాలి. ఇందులో రిటర్న్‌ల ప్రాసెసింగ్ కోసం కార్యాచరణ




వేదిక ఏర్పాటు, పన్ను చెల్లింపుదారుల గుర్తింపు, నమోదు, ప్రచార కార్యక్రమం, వర్తింపు మెరుగుదల ప్రణాళిక వంటివి ఉన్నాయి. దీనికి ఈ ఏడాది జూన్‌ను గడువుగా నిర్దేశించారు. మరో కొత్త షరతు ప్రకారం, ఐఎంఎఫ్ నిర్వహించిన గవర్నెన్స్ డయాగ్నస్టిక్ అసెస్‌మెంట్ సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం ఒక పరిపాలనా కార్యాచరణ ప్రణాళికను ప్రచురించాలి. కీలకమైన పరిపాలనా లోపాలను పరిష్కరించడానికి సంస్కరణ చర్యలను బహిరంగంగా గుర్తించడం ఈ నివేదిక ఉద్దేశం. 2027 తర్వాత ప్రభుత్వ ఆర్థిక రంగ వ్యూహాన్ని, 2028 నుంచి సంస్థాగత, నియంత్రణ వాతావరణాన్ని వివరిస్తూ ఒక ప్రణాళికను సిద్ధం చేసి ప్రచురించాలని కూడా ప్రభుత్వం ఆదేశించబడింది. ఇంధన రంగంలో నాలుగు కొత్త షరతులు ప్రవేశపెట్టారు. ఇంధన టారిఫ్‌లను వ్యయ రికవరీ స్థాయిలలో నిర్వహించడానికి ఈ ఏడాది జూలై 1 నాటికి వార్షిక విద్యుత్ టారిఫ్ రీబేసింగ్ నోటిఫికేషన్లను ప్రభుత్వం జారీ చేయాలి. అలాగే, ఫిబ్రవరి 15, 2026 నాటికి ఇంధన టారిఫ్‌లను వ్యయ రికవరీ స్థాయిలలో నిర్వహించడానికి అర్ధ-వార్షిక గ్యాస్ టారిఫ్ సర్దుబాటు నోటిఫికేషన్ జారీ చేయాలని నివేదిక తెలిపింది. ఈ నెలాఖరు నాటికి కెప్టివ్ పవర్ లెవీ ఆర్డినెన్స్‌ను శాశ్వతంగా చేయడానికి పార్లమెంట్ చట్టాన్ని ఆమోదించాలని ఐఎంఎఫ్ పేర్కొంది. పరిశ్రమలను జాతీయ విద్యుత్ గ్రిడ్‌కు మారేలా ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వం వాటిపై భారం పెంచింది. రుణ సేవా సర్చార్జ్‌పై యూనిట్‌కు గరిష్టంగా రూ. 3.21 పరిమితిని తొలగించడానికి కూడా పార్లమెంట్ చట్టాన్ని ఆమోదించాలి. ఇది విద్యుత్ రంగం అసమర్థతకు నిజాయితీగా బిల్లులు చెల్లించే వినియోగదారులను శిక్షించడమేనని తెలుస్తోంది. తప్పుడు ఇంధన విధానాలు, ప్రభుత్వ దుష్పరిపాలన వల్లే సర్క్యులర్ డెట్ పేరుకుపోతోందని ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ గతంలోనే స్పష్టం చేశాయి. ఈ పరిమితిని తొలగించడానికి జూన్ నెలాఖరు గడువుగా ఉంది. ప్రత్యేక సాంకేతిక జోన్లు, ఇతర పారిశ్రామిక పార్కులు, జోన్లకు సంబంధించిన అన్ని ప్రోత్సాహకాలను 2035 నాటికి పూర్తిగా దశలవారీగా రద్దు చేయడానికి నిర్వహించిన అంచనా ఆధారంగా పాకిస్థాన్ ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని కూడా ఐఎంఎఫ్ షరతు విధించింది. ఈ నివేదికను ఈ ఏడాది చివరి నాటికి సిద్ధం చేయాలి. చివరగా, వినియోగదారులకు అనుకూలమైన షరతులో, వాణిజ్యపరంగా వాడిన మోటారు వాహనాల దిగుమతిపై అన్ని పరిమాణాత్మక ఆంక్షలను ఎత్తివేయడానికి (ప్రారంభంలో జూలై చివరి నాటికి ఐదేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వాహనాలకు మాత్రమే) అవసరమైన అన్ని చట్టాలను పార్లమెంటుకు సమర్పించాలని ఐఎంఎఫ్ పాకిస్థాన్‌ను కోరింది. ప్రస్తుతం, మూడేళ్లలోపు కార్లను మాత్రమే దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఉంది.

## ప్రతిపక్షాలు ఏకం కావాలి..

**చెన్నై:** ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పిలుపునిచ్చారు. గవర్నర్ అధికారాలపై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలని ఆయన కోరారు. బీజేపీయేతర రాష్ట్రాల సీఎంలకు మే 17న లేఖలు రాశారు. బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి, గవర్నర్‌కు సుప్రీంకోర్టు గడువు విధించడాన్ని ఎంకే స్టాలిన్ గుర్తుచేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మే 13న రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించడాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కోర్టు నిర్ణయాన్ని లెక్కచేయకుండా గవర్నర్ అధికారాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా కోర్టును ఆశ్రయించడం వారి దుష్ట ఉద్దేశాన్ని సూచిస్తున్నదని ఆరోపించారు. కాగా, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలను వ్యతిరేకించాలని బీజేపీయేర రాష్ట్రాల ప్రభుత్వాలను డీఎంకే అధ్యక్షుడైన ఎంకే స్టాలిన్ కోరారు. 'మన సుప్రీంకోర్టు తన చారిత్రాత్మక తీర్పులో (తమిళనాడు రాష్ట్రం - తమిళనాడు గవర్నర్) సమర్థించిన విధంగా, రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించడానికి, సంరక్షించడానికి మనం కోర్టు ముందు సమన్వయంతో కూడిన చట్టపరమైన వ్యూహాన్ని రూపొందించాలి. ఐక్య ఫ్రంట్‌ను ప్రదర్శించాలి. ఈ కీలకమైన విషయంలో మీ తక్షణ, వ్యక్తిగత జోక్యం కోసం నేను ఎదురు చూస్తున్నా' అని ఆ లేఖలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కేరళ, జార?ండ్, పంజాబ్, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రులకు ఎంకే స్టాలిన్ లేఖలు రాశారు.

# వారికి నా కంటే అందగాడు కనిపించలేదేమో!



**హైదరాబాద్:** ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న పోరులో భాగంగా తన వంతు పాత్రను సమర్దవంతంగా పోషిస్తున్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. పాకిస్తాన్ ట్రోలర్స్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇస్లాంలో హింసకు తావులేదని పదే పదే చెబుతున్న అసదుద్దీన్‌పై పాకిస్తాన్‌కు చెందిన పలువురు ట్రోలింగ్‌కు దిగారు. దీనికి ఓవైసీ నవ్వుతూనే అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. 'పాకిస్తాన్‌లో ఉన్న వారికి భారత్‌లో ఉన్న నేను మాత్రమే కనిపిస్తున్నాను. నా కంటే అందగాడు వారికి కనిపించలేదేమో. అందుకే నా ప్రసంగాలు వింటూ ఉన్నారు. నా ప్రసంగాలు విని మీ మెదడులో ఉన్న చెత్తను తీసేయండి. అది అందరికీ మంచిది. మీ అజ్ఞానం కూడా అంతమవుతుంది' అని అసదుద్దీన్ తెలిపారు. "మీపై పాకిస్తాన్ ట్రోలింగ్ ఎక్కువైంది కదా" ? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఓవైసీ నవ్వుతూ స్పందించారు. వారికి తన కంటే అందగాడు భారత్ లో కనిపించలేదేమో. అందుకే నా ప్రసంగాలను ట్రోల్స్ చేస్తున్నారు' అంటూ చమత్కరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల్లో భాగంగా అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదంపై భారత్ సాగిస్తున్న పోరాటానికి ఓవైసీ సిద్ధమవుతున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, ఆపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు ముందు జరిగిన అఖిలపక్ష సమావేశానికి ఓవైసీకి ఆహ్వానం చివరి నిమిషంలో అందింది. తొలుత ఓవైసీకి ఆహ్వానం అందలేదనే వార్తల నేపథ్యంలో హెూంమంత్రి అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి ఓవైసీని అఖిలపక్ష సమావేశానికి రమ్మని ఆహ్వానించారు. అప్పట్నుంచీ పాకిస్తాన్ దుశ్చర్యలను ఎండగడుతూనే ఉన్నారు అసదుద్దీన్ ఓవైసీ. పాకిస్తాన్ ఓ ఉగ్రవాద దేశంగా మారిపోయిందని, ఆ దేశం అర్ధ శతాబ్దం వెనక్కి పోయిందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇలా సమయం వచ్చినప్పుడల్లా పాకిస్తాన్ తీరుపై ధ్వజమెత్తుతూనే ఉన్నారు ఓవైసీ.

# ప్లాన్డ్.. ట్రైయిన్డ్.. ఎగ్జిక్యూటెడ్

పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పేందుకే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని భారత సైన్యం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన ఓ కొత్త వీడియోను ఆదివారం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో విడుదల చేసింది. 'పక్కా ప్రణాళికతో, తగిన శిక్షణతో దీనిని అమలు చేశాం. న్యాయం జరిగింది' అని భారత సైన్యానికి చెందిన పశ్చిమ కమాండ్ ఈ వీడియోలో పేర్కొంది. భారత సైన్యం పశ్చిమ కమాండ్ విడుదల చేసిన ఈ వీడియోలో ఒక సైనికాధికారి మాట్లాడుతూ 'ఆపరేషన్ సిందూర్' అనేది పాకిస్థాన్‌కు ఒక గుణపాఠం. దశాబ్దాలుగా వారు నేర్చుకోని పాఠం ఇది' అని వ్యాఖ్యానించారు. 'పహల్గామ్ ఉగ్రదాడితో ఇదంతా మొదలైంది. ఆ ఘటనతో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈసారి వారి తరతరాలు గుర్తుంచుకునేలా గుణపాఠం చెప్పాలన్నదే మా ఏకైక ఆలోచన. ఇది ప్రతీకారం కాదు, న్యాయం మాత్రమే. మే 9వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ప్రతీ శత్రు సైనిక స్థావరాన్ని భారత సైన్యం ధ్వంసం చేసింది. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక చర్య మాత్రమే కాదు, పాకిస్థాన్‌కు దశాబ్దాలుగా అర్థం కాని రీతిలో చెప్పిన గుణపాఠం' అని సైనిక సిబ్బంది ఆ వీడియోలో వివరించారు. గత నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా, మే 7న భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద సంబంధిత స్థావరాలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేసింది. తాజాగా విడుదల చేసిన వీడియో ద్వారా తమ చర్య ఎంత కఠినంగా ఉంటుందో పాకిస్థాన్‌కు మరోసారి స్పష్టం చేసినట్టయింది.



## ఐఎస్ఐ ఆహ్వానంపై పాక్ వెళ్లిన కాంగ్రెస్ ఎంపీ సీఎం సంచలన వ్యాఖ్యలు



**గౌహతి:** పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రపంచదేశాల ముందుకు తీసుకువెళ్లేందుకు ఎంపీల ప్రతినిధుల బృందాలను విదేశాలకు పంపాలని కేంద్రం ఇటీవల నిర్ణయం తీసుకుంది. వివిధ పార్టీలకు చెందిన ఎంపీలతో ఏడు ప్రతినిధి బృందాలను ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిత నలుగురు ఎంపీల్లో ఒకరైన గౌరవ్ గొగోయ్ విషయంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తాజాగా ఆయనపై మరింత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాక్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఆహ్వానం మేరకు గొగోయ్ పాక్ వెళ్లారని ఆరోపించారు. అక్కడ శిక్షణ పొందేందుకే ఆయన వెళ్లారని కూడా చెప్పారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు కూడా తమ వద్ద ఉన్నట్టు చెప్పారు. "పాకిస్తాన్ హెూం శాఖ నుంచి లేఖ రావడంతో గౌరవ్ గొగోయ్ ఆ దేశానికి వెళ్లారు. పాక్ ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఆయన వెళ్లారు. విదేశాంగ శాఖ, సాంస్కృతిక శాఖ ఆహ్వానంతో కాదు. ఇది చాలా సీరియస్ అంశం. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలి" అని హిమంత బిస్వ శర్మ అన్నారు.

### అసోం సీఎం ఏమన్నారు?

దీనికి ముందు, విదేశాలకు వెళ్లే భారత ప్రతినిధి బృందంలో ఈశాన్య ప్రాంతాల ఎంపీలను ఎంపిక చేయడంపై హిమంత బిస్వ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈశాన్య ప్రాంతాల నుంచి ముగ్గురు ఎంపీలను ఎంపిక చేయడం చాలా సంతోషమని, నాగాలాండ్ నుంచి ఒకరిని, అసోం నుంచి ఇద్దరిని ఎంపిక చేశారని చెప్పారు. విదేశాలకు పంపే ప్రతినిధి బృందం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన జాబితాలోని గౌరవ్ గొగోయ్ పేరును తొలగించాలని రాహుల్ గాంధీని కోరారు. కాంగ్రెస్ ఎంపిక చేసిన నేతల జాబితాను ఆ పార్టీ నేత జైరామ్ రమేష్ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. దీనిపై శర్మ స్పందిస్తూ, జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా అసోం ఎంపీ పేరును తొలగించాలని నేరుగా గొగోయ్ పేరును ప్రస్తావించకుండా అన్నారు. "జాబితాలో పేర్కొన్న ఎంపీల్లో ఒకరు (అసోం నుండి) పాకిస్తాన్‌లో ఎక్కువ కాలం ఉన్న విషయాన్ని ఖండించలేదు. రెండు వారాల పాటు ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన భార్య భారతదేశంలో పనిచేస్తున్నప్పుడు పాకిస్తాన్‌కు చెందిన ఒక ఎన్జీవో నుంచి జీతం పొందుతున్నట్టు విశ్వసనీయ పత్రాలు చూపిస్తున్నాయి" అని శర్మ ఒక ట్వీట్‌లో తెలిపారు.

## లష్కరే టాప్ టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్ హతం



లష్కరే టాప్ టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్ హతమయ్యాడు పాకిస్థాన్‌లో ఖలీద్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. తన నివాసం నుంచి ఆదివారం మధ్యాహ్నం బయటకు వెళ్లిన ఖలీద్‌ను దాడి చేసి హతమార్చారు. లష్కరే కమాండర్లతో కలిసి ఖలీద్ పనిచేశాడు. 2006లో నాగపూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై దాడి ఘటనలో ఖలీద్ సూత్రధారి. నాగపూర్, రాంపూర్, బెంగుళూరు దాడుల్లో ఖలీద్ హస్తం ఉంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఖలీద్‌కు పాకిస్థాన్ సర్కార్ భద్రత కల్పించింది. నేపాల్‌లో ఉంటూ లష్కరే కార్యకలాపాలు నిర్వహించిన ఖలీద్.. ఇటీవల సింధ్ ప్రావిన్స్‌లోని బాదిక్ జిల్లాకు మకాం మార్చాడు. ఇవాళ అక్కడే హతమయ్యాడు. 2001లో రాంపుర్‌లోని సీఆర్పీఎఫ్ శిబిరంపై, 2005లో బెంగళూరులోని ఐఐఎస్‌సీపై జరిగిన దాడుల్లోనూ ఖలీద్ హస్తం ఉంది.

## బహిష్కరణ, తిరిగి పార్టీలోకి..



**న్యూఢిల్లీ:** బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ మాయావతి మరోసారి తన మేనల్లుడికి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా ఆయనను నియమించారు. ఢిల్లీ లోధిరోడ్‌లోని సెంట్రల్ ఆఫీస్‌లో బీఎస్పీ జాతీయస్థాయి సమావేశం ఆదివారం నాడు జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్ని జిల్లాల అధ్యక్షులు, కోఆర్డినేటర్లతోపాటు జాతీయ కోఆర్డినేటర్లు, జనరల్ సెక్రటరీలు, రాష్ట్రాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆకాష్ ఆనంద్‌కు పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా మాయావతి బాధ్యతలు అప్పగించారు. ఈసారి పార్టీని, పార్టీ ఉద్యమాన్ని అత్యంత జాగరూకతతో, నిబద్ధతతో ఆయన ముందుకు తీసుకువెళ్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

బహిష్కరణ, తిరిగి పార్టీలోకి..

ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు గత మార్చి 3న మాయావతి ప్రకటించారు. ఆకాష్ తన మామగారైన అశోక్ సిద్ధార్థ్ ప్రభావానికి లోనుకావడంతో మాయావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా బహిష్కరణ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. పార్టీ నేషనల్ కోఆర్డినేటర్‌గా పనిచేసిన ఆకాష్‌ను అంతకు ముందు తన రాజకీయ వారసుడిగానూ మాయావతి ప్రకటించారు. పార్టీ నుంచి బహిష్కరించిన 40 రోజుల తర్వాత తిరిగి ఏప్రిల్ 13న ఆయనను పార్టీలోకి మాయవతి తీసుకున్నారు. గతంలో చేసిన పొరపాట్లకు ఆకాష్ విచారం వ్యక్తం చేయడంతో మాయవతి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# దుర్గగుడిలో అడగడుగునా దోపిడీ


**విజయవాడ:** బెజవాడ దుర్గమ్మ.. ఎంతోమందికి ఆరాధ్య దైవం. అమ్మవారి దర్శనం కోసం ఏపీలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా.. వేరే రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. కానీ.. అమ్మవారి సన్నిధిలో దోపిడీ చూశాక ముక్కున వేలేసుకుంటున్నారు. కొండపైకి వెళ్లడం మొదలు.. కిందకు వచ్చేదాకా భక్తులను దారుణంగా దోచుకుంటున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి.. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం. కానీ ఇప్పుడు దోపిడీకి కేంద్రంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా అక్కడ వ్యాపారులు, సిబ్బంది భక్తుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొండపైకి ఎక్కడం మొదలు.. కిందకు దిగే వరకు.. ప్రతీచోట డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అమ్మవారి కొండపైకి వెళ్లడానికి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. కానీ.. అవి సరిపడా లేవు. ఎప్పుడో వస్తున్నాయి. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో.. భక్తులు వేడికి తాళలేక.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వారధి కింద నుంచి కొండపైకి వెళ్లడానికి సెవెన్ సీటర్ వాహనాలను నడుపుతున్నారు. వీటిల్లో ఎక్కించడానికి అక్కడ విధులు నిర్వహించే ఆలయ సిబ్బంది సహకరిస్తున్నారు. అటు ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఉండే సిబ్బంది కూడా.. భక్తుల వాహనాలకు ఆంక్షలు పెడుతున్నారు. కానీ.. కొండపైకి వచ్చే ప్రైవేటు వాహనాలను మాత్రం ఆపడం లేదు. వీటిల్లో ఒక్కో భక్తుడి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారుఏదోలా కొండపైకి వచ్చిన భక్తులు.. అక్కడా దోపిడీకి గురవుతున్నారు. సాధారణంగా రూ.20 ఉండే వాటర్ బాటిల్‌ను రూ.30కి విక్రయిస్తున్నారు. ఇందేటని ప్రశ్నిస్తే.. ఇష్టం ఉంటే కొనుక్కో.. లేదంటే లేదు.. అని గద్దిస్తున్నారు. కూల్ డ్రింక్స్ విక్రయాల పరిస్థితి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కొండపైన ఫొటోలు తీసేవారు



కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు.గతంలో మాదిరిగా కాకుండా.. అమ్మవారి కొండపైకి ఎక్కడానికి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలు, వారి తల్లిదండ్రులను లిఫ్ట్‌లో పైకి తీసుకెళ్లాలి. కానీ.. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డబ్బులు వసూలు చేసి.. లిఫ్ట్‌లో ఎక్కిస్తున్నారనే ఆరోపమలు ఉన్నాయి. ఇటు కొండపైనుంచి కిందకు దిగడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో బస్సులు సరిపోవడం లేదు. దీంతో ప్రైవేటు వాహన యజమానులు అక్కడికి వచ్చి.. భక్తులకు మాయమాటలు చెప్పి.. వాహనాల్లో ఎక్కిస్తున్నారు.ఇలా ప్రతీచోట.. భక్తులు దోపిడీకి గురవుతున్నారు. అక కొండపైకి ఎక్కాక.. గతంలో మాదిరిగా లేదు. ఏది ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. దర్శనం తర్వాత భక్తులు బయటకు రావడానికి కూడా సరైన మార్గం లేదు. లడ్డూ ప్రసాదం ఎక్కడ విక్రయిస్తారో తెలియక చాలామంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. సిబ్బందిని అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు.భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పిస్తారు. ఇక్కడైతే.. మామూలు దోపిడీ లేదు. ఒక్కో భక్తుడి దగ్గర ఆలయ అధికారులు రూ.40 తీసుకొని టోకెన్ ఇస్తున్నారు. కానీ.. తీరా అక్కడికి వెళ్లాక రూ.100 ఇస్తేనే తలనీలాలు తీస్తున్నారు. ఇవ్వకపోతే.. బూతులు తిడుతున్నారు. ఆగమాగం తలనీలాలు తీస్తున్నారు. పుట్టు వెంట్రుకలు అయితే.. ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారు.

# ఉద్యోగుల బదిలీకి మార్గదర్శకాలు

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 16 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న ఆంక్షల్ని సడలించారు. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.




**ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు.ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు.

మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు.

ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్‌గా పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు.ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు.

ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు.మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు.గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి**

పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు.బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు.దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు.ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి.

**ఏజెన్సీలకు ప్రాధాన్యత..**

నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్-ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి. ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో... బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

**ఉద్యోగ సంఘాల నేతలకు అవకాశం**

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి నేతలకు మూడు టర్మ్‌లకు మినహాయింపు ఉంటుంది. ఆఫీస్ బేరర్లకు మూడు విడతలు పూర్తయ్యే వరకు లేదా ఒకే స్టేషన్లో 9 ఏళు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్ఓడిలకు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది.ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థనలు పరిశీలించి ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత విభాగాధిపతులపై ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే వాటిని తీవ్రంగా పరిగణిస్తారు

# జనసేన కోటాలో లింగమనేని

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.

## వేరు వేరు ఘటనల్లో ఏడుగురు పిల్లలు మృతి

-మొదటిపేజీ తరువాయి

తల్లిదండ్రులకు చంద్రబాబు సానుభూతి తెలిపారు.

**విజయనగరం జిల్లాలో నలుగురు మృతి**

విజయనగరం జిల్లా ద్వారపూడి గ్రామంలో కారు డోర్లు లాక్ పడిన సంఘటనలో నలుగురు చిన్నారులు చనిపోవడంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆడుకునేందుకు వెళ్లిన పిల్లలు... ఆగి ఉన్న ఒక కారు ఎక్కగా... డోర్ లాక్ పడి బయటకు రాలేక అందులోనే చనిపోయిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. కారులో చిక్కుకుని ఊపిరి అందక ఉదయ్, జాశ్రిత, చారులత, మణీశ్వరి ప్రాణాలు కోల్పోవడంపై చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. రెండు ఘటనల్లో 10 ఏళ్లు కూడా నిండని బిడ్డలు చనిపోవడం తనను తీవ్ర వేదనకు గురిచేసిందని అన్నారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.

## అఖిలపక్ష బృందంలో ఎంపీ పురందేశ్వరికి చోటు

రాజమహేంద్రవరం: ఉగ్రవాదులకు అండగా నిలబడుతూ భారత్‌పై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ కుతంత్రాలను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన బృందాల్లో ఏపీ భాజపా అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరికి చోటు కల్పించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచదేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 33 దేశాల రాజధానులకు వెళ్లేందుకు వివిధ పార్టీలకు చెందిన మొత్తం 59 మందితో ఏడు అఖిలపక్ష బృందాలను కేంద్రం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా యుకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించే ఎనిమిది మంది సభ్యుల బృందంలో ఎంపీ పురందేశ్వరి ఉన్నారు. ఈ బృందానికి భాజపా సీనియర్ నేత, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నాయకత్వం వహిస్తారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం, అందుకు ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్', పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదం గురించి వారు వివరిస్తారు.

అనేక సంవత్సరాలుగా భారతదేశాన్ని దెబ్బతీసేందుకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్ బుద్ధిని ప్రపంచం ముందు బయటపెట్టడానికి, మనదేశంపై పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టడానికి ఏర్పాటుచేసిన అఖిలపక్ష బృందంలో తనకు చోటు దక్కడం ఆనందంగా ఉందని ఎంపీ పురందేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగ్రవాదులను ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు, పౌరులకు నివాళులు అర్పించడానికి ఇదొక చిన్న మార్గమని ఆమె పేర్కొన్నారు. దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి వచ్చిన అరుదైన అవకాశంగా, గౌరవంగా భావిస్తున్నానని ఆమె చెప్పారు.

## తెదేపా కార్యకర్తపై దాడి..

## వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

డ్రైవర్‌ను రాజు మందలించారు. అక్కడికి కాసేపటి తర్వాత సురేశ్ అనుచరులు వచ్చి అతడిపై దాడి చేసి.. సురేశ్ ఇంటికి బలవంతంగా తీసుకెళ్లారు. అక్కడ మరోసారి సురేశ్, అతడి అన్న ప్రభుదాసు, బంధువులు రాజుపై దాడి చేశారు. గాయాలపాలైన రాజుని కుటుంబ సభ్యులు మంగళగిరి ఎయిమ్స్‌లో చేర్చారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నాడు. మరోవైపు సురేశ్ సోదరుడు, బంధువుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## "రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడంవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమేకాదు, ఫిర్యాదుదారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదునుకూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## అమరావతికి మరో మణిహారం

-మొదటిపేజీ తరువాయి

ఈ ముఖ్యమైన ప్రాంతాలను కలుపుతూ ఒక మార్గాన్ని ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ "అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ లిమిటెడ్" ని ఈ సబర్బన్ రైలు సేవల కోసం సాధ్యాసాధ్యాలపై పూర్తి ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదివారం ఆదేశించింది. విజయవాడ, గుంటూరు ప్రధాన నగరాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో.. అలాగే అమరావతి చుట్టూ అభివృద్ధి కేంద్రాలైన కృష్ణా కాలువ, దుగ్గిరాల, తెనాలి, వెజెండ్ల, మంగళగిరి, సతెనపల్లి, నూజివిడి, గుడివాడ, గన్నవరం ఉన్నాయి. ప్రస్తుతం గుంటూరు నుంచి విజయవాడ వరకు 32.17 కిమీ దూరాన్ని ప్రయాణించే ఒక ప్యాసింజర్ రైలు 1. 20 గంటలు పడుతుందనీ రైల్వే శాఖ అంచనా వేస్తున్నారు. ఇక ఇదే దూరానికి ఎక్స్‌ప్రెస్ రైలు గంట సమయం పడుతుందని భావిస్తున్నారు. హౌరా – చెన్నై ఈస్ట్ కోస్ట్ కారిడార్ పూర్తి స్థాయిలో బిజీగా ఉంది. బ్రాంచ్ లైన్లలో కొన్ని ట్రైన్లు మాత్రమే ఉన్నాయి. అవి మిక్స్‌డ్ ట్రాఫిక్‌తో నెమ్మదిగా నడుస్తున్నాయని గుర్తించారు. అయితే అమరావతి చుట్టు పక్కల ప్రాంత ప్రయాణికుల కోసం వేగవంతమైన ప్యాసింజర్ రైలు సేవలను నడిపించడం సాధ్యం కాదనీ ఇప్పటికే రైల్వే శాఖ తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతీయ హబ్ అభివృద్ధికి వేగవంతమైన సెమీ హై స్పీడ్ సబర్బన్ రైలు వ్యవస్థ అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. అటు భారత ప్రభుత్వం (రైల్వే మంత్రిత్వ శాఖ) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే సూత్రప్రాయంగా అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్ మోడల్‌లో సబర్బన్ రైల్వే పాలసీ- 2017 కింద చేపట్టాలని నిర్ణయించింది.

## సమన్యాయం ఎక్కడ అంటున్న జనసైనికులు

**విజయవాడ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదవుల విషయంలో అందరికీ సమాన న్యాయం చేయలేకపోతున్నారంటున్నారు. కేవలం కొందరికే పదవులు దక్కడంతో మిగిలిన వారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. పార్టీ నాయకత్వంతో టచ్ లో ఉన్నావారితో పాటు ఎంపిక చేసిన కొందరికే నామినేటెడ్ పదవులు లభిస్తున్నాయంటున్నారు. ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో బీసీలకు, శెట్టి బలిజ సామాజికవర్గాలకు దక్కింది తక్కువేనని అంటున్నారు. ఎక్కువగా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకే పదవులు ఇవ్వడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. గత ఎన్నికల్లో అన్ని సామాజికవర్గాలు కలసి పని చేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందన్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినప్పటికీ తమకు టిక్కెట్లు దక్కకపోయినా తాము చెప్పిన వారికి సీట్లు రాకపోయినా పార్టీ కోసం, పవన్ కల్యాణ్ కోసం పనిచేశామని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేసే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న అసహనం ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ మిగిలిన సామాజికవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాపు సామాజివర్గమే గత ఎన్నికల్లో గెలిపించలేదని, కులాలు, మతాలకు అతీతంగా పనిచేయబట్టే అంతటి అద్భుతమైన విజయాన్ని సాధించామని అంటున్నారు. సోషల్ మీడియాలోనూ ఎక్కువగా ఈ ఎంపికపై వ్యతిరేకంగా పోస్టులు కనిపిస్తున్నాయి.. పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ మాటలు ఆచరణలో కనిపించడం లేదంటున్నారు. నిజంగా క్షేత్రస్థాయిలో పని చేసిన వారికి పదవులు ఆశించకుండా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షతోనే కసితో పనిచేశామని చెబుతున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల భర్తీ చూసిన వారికి ఎవరికైనా కాపులకు అధిక ప్రాధాన్యత మిస్తున్నట్లు స్పష్టంగా కనిపించడంతో మిగిలిన సామాజికవర్గాలు కొంత గుర్రుగా ఉన్నాయి. అయితే భర్తీ కావాల్సిన పోస్టులు చాలా ఉన్నాయని, దశలవారీగా అందరికీ అవకాశం కల్పిస్తామని పార్టీ నాయకత్వం చెబుతుంది. మొత్తం మీద పదవుల పంపకం మాత్రం జనసేన పార్టీలో కాక రేపుతుంది. వన్ బై వన్ వరసగా అందరికీ పోస్టులు దక్కుతాయని పవన్ కల్యాణ్ కూడా హామీ ఇస్తున్నారు. అంతవరకూ ఓపిక పట్టాలని కోరుతున్నారు.

## సంపాదకీయం

# దృఢనిశ్చయం

ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి శషభిషలూ లేకుండా కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వాణిజ్యం అంటే కుదరదని, ఉగ్రవాదానికి ఊతమిస్తూ నీళ్లు కావాలంటే చెల్లదని, ఉగ్రవాదానికి అండదండలందిస్తూ చర్చలంటే అంగీకరించబోమని, అణు బెదిరింపులు తమను భయపెట్టలేవని మోదీ పంపిన సందేశంతోనైనా పాకిస్తాన్ ఇకపై బుద్ధెరిగి ప్రవర్తించాలి. జాతినుద్దేశించి సోమవారం ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతమూ కశ్మీర్ విషయంలో పాక్ తీరుతెన్నులపై భారత్ వైఖరిలో వచ్చిన మార్పునకు అద్దం పట్టింది. ఒక కొత్త క్రమం బయల్దేరిందన్న సంకేతాన్నిచ్చింది. ఇకపై ఉగ్రవాదులనూ, వారికి సాయం చేసే ప్రభుత్వాన్నీ వేర్వేరుగా పరిగణించబోమని ఆయన ప్రకటించటం ఒక్క పాకిస్తాన్ మాత్రమే కాదు...ప్రపంచ దేశాలన్నీ గమనించాల్సిన అత్యంత కీలక అంశం. కాల్పుల విరమణ తాత్కాలిక దశేనని, ఉగ్రవాదం శిరసెత్తినప్పుడల్లా 'ఆపరే షన్ సిందూర్' కొనసాగుతూనే వుంటుందని మోదీ చెప్పటం గమనార్హం. ఉగ్రవాదం విషయంలో అమెరికా నిర్లిప్తంగా ఉంటున్నది. 2001లో తమ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు 'ఉగ్ర వాదంపై యుద్ధం' పేరిట ప్రపంచంలో ఎక్కడున్నా ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని ప్రక టించిన అమెరికా... కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌ను ఎప్పటికప్పుడు వెనకేసు కొస్తోంది. మొన్నటికి మొన్న పాక్‌కు ఐఎంఎఫ్ అప్పు పుట్టడంలో యథోచితంగా సహకరించింది. దాని చీకటి వ్యవహారాలు తెలియనట్టే ప్రవర్తిస్తూ ఎప్పటికప్పుడు నిధులూ, ఆయుధాలూ ఉదారంగా అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని మోదీ ప్రకటించాల్సి వచ్చింది. దారుణ ఉదంతాలు జరిగినప్పుడల్లా ఏదో కారణం చూపి పాకిస్తాన్‌ను గట్టెక్కి స్తున్న దేశాలు ఇకముందు దీన్ని గమనించుకోక తప్పదు. ఎంతటి క్లిష్టసమయాల్లోనైనా పట్టువిడుపులు ప్రదర్శించటంలోనే పరిణతి వ్యక్తమవుతుంది. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్తాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయటంలోనూ, అక్కడి సైన్యం ప్రతిఘటనను తిప్పికొట్టడంలోనూ తెగువనూ, సాహసాన్నీ చూపిన భారత్... లక్ష్యసాధన పూర్తికాగానే కాల్పుల విరమణకు కూడా సిద్ధపడి తన పరిణతిని తెలియజెప్పింది. కానీ విఫల రాజ్యం అనే పేరును సార్థకం చేసుకుంటూ కాల్పుల విరమణకు ఒప్పుకున్నట్టే ఒప్పుకుని ఆ వెంటనే ఉల్లంఘించి పాక్ తన నైజాన్ని చాటుకుంది. ఆ దేశంలో రాజకీయ నాయకత్వానికీ, సైన్యానికీ ఎప్పుడూ సరైన సంబంధాలు ఉండవన్నది ప్రపంచానికి తెలిసిన సత్యం. కానీ సైనిక దళాలు సైతం ముఠాలుగా చీలివున్నాయని, వాటిపై ఎవరికీ అదుపులేదని తాజా పరిణామాలు నిరూపించాయి. ఈ నిజాన్ని గ్రహించకుండా, పాకిస్తాన్‌కు చీవాట్లు పెట్టకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అణు యుద్ధాన్ని నివారించామని స్వోత్కర్షకు పోవటం... భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం ఆశ్చర్య కరం. పాకిస్తాన్ చర్యల పర్యవసానం తమ వరకూ రానేరాదన్న భ్రమేదో ఆయనకున్నట్టుంది. కానీ ఉగ్రవాదాన్ని దుంపనాశనం చేయకపోతే అది ఏ దేశాన్నీ విడవకుండా మింగేస్తుందని ట్రంప్ గ్రహించటం అవసరం. ఉగ్రముఠాలను ప్రోత్సహించి ఊచకోతలను సాగిస్తున్న దేశాన్ని ఎవరైనా ఎలా ఉపేక్షించగలరు? దాని దగ్గర అణ్వాయుధాలున్నాయనీ, అది ముప్పు కలిగిస్తుందనీ... కనుక నోర్మూసుకు పడివుండాలనీ ట్రంప్ చెప్పదల్చుకున్నారా? వాణిజ్యాన్ని ఆపేస్తానని బెదిరించటంవల్ల రెండు దేశాలూ దారికొచ్చి కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయని ఆయన అనటం కూడా అత్యంత అభ్యంతరకరమైంది. ఇలాంటి తర్కంతో ప్రోత్సహిస్తున్నదెవరినో గమనించుకుంటున్నారా? తాను ప్రపంచ దేశాలతో అధిక సుంకాల పేరిట యుద్ధం సాగిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్‌ను నియంత్రించటం లేదు. అక్కడి మారణకాండను ఆపటం లేదు. మరి భారత్%-%పాక్ విషయంలో ఇంత ఆత్రుత దేనికో? ఎవరూ కోరకుండానే కశ్మీర్ సమస్యలో వేలెడతానని ఆయన తనకు తానుగా ఎలా చెప్పుకుంటారు? 2019లో సైతం ట్రంప్ ఇవే తరహా మాటలు మాట్లాడారు. ఆ తర్వాత జ్ఞానో దయమై ఆ సమస్యను రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకుంటాయని స్వరం మార్చారు. మళ్లీ ఇప్పుడేమైంది? తాజా ఘర్షణలకు మూలం ఎక్కడున్నదో ఆయన గ్రహించలేకపోయారని ట్రంప్ మాటలు గమనిస్తే తెలుస్తుంది. పహల్గామ్‌లో 26మంది పర్యాటకుల్ని పొట్టనబెట్టుకున్న ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ని ప్రారంభించింది. పాక్‌లోని 24చోట్ల ఉగ్రముఠాల స్థావ రాలను ధ్వంసం చేసింది. వందమంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడికిది ప్రతీకారమే తప్ప కశ్మీర్ సమస్య పరిష్కారాన్ని ఉద్దేశించి మొదలెట్టిన దాడులు కాదు. అమెరికాకు చిత్తశుద్ధి ఉంటే ఉగ్రవాదులకు ప్రోత్సాహం అందించినంతకాలమూ తమ వైపుగా ఎలాంటి సాయమూ అందబోదని పాకిస్తాన్‌కు చెప్పాలి. ఆ దేశంతో సంబంధ బాంధవ్యాలు కొన సాగించే దేశాలపై కూడా ఆంక్షలుంటాయని ప్రకటించాలి. కానీ అందుకు విరుద్ధంగా ఆ దేశం కారణంగా నష్టపోతున్న భారత్‌నూ, దాన్నీ ఒకే గాటన కట్టడం ఎలాంటి సందేశం పంపుతుంది? ఇరు దేశాల మధ్యా చర్చలంటూ ఉంటే అది కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనా, ఉగ్రవాదుల అప్పగింతపైనా మాత్రమే ఉంటాయని తన సందేశంలో మోదీ చెప్పటం ప్రశంసించదగ్గది. అమెరికా పోకడలు గమనిస్తే వర్తమాన ప్రపంచంలో ఎలాంటి న్యాయం అమలవుతున్నదో స్పష్టంగానే అర్థమవుతుంది. దశాబ్దాలుగా చీకాకు పెడుతున్న ఉగ్రవాద సమస్యపై మోదీ దృఢ నిశ్చయాన్ని ప్రకటించటం ఈ తరహా న్యాయాన్ని ప్రశ్నించటమే!

# తిరోగమనంలో పురోగామి భారత్



భారత్ మరియు పాకిస్థాన్ తమ స్వతంత్రతను సాధించినప్పటికీ, ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్గాల్లో అవి పూర్తిగా వేరుగా అభివృద్ధి చెందాయి. భారతదేశం తన ప్రజాస్వామిక, లౌకిక విలువలను కాపాడుకుంటూ, ప్రపంచ స్థాయిలో అభివృద్ధిని సాధించడమే కాక, పాకిస్థాన్‌తో పోల్చినప్పుడు అధిక స్థాయిలో ఉన్నది.

భారత్, పాకిస్థాన్‌లు ఏకోదరులు. బ్రిటిష్ వలస పాలన నుంచి ఏకకాలంలో విముక్తమై స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. ఉమ్మడి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వారసత్వమున్నప్పటికీ ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర అస్తిత్వంలో అవి భిన్న బాటలలో నడిచాయి. భారత ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన అభివృద్ధి చెందింది. భారత్ తలసరి ఆదాయం పాకిస్థాన్ తలసరి ఆదాయం కంటే రెఒండు రెట్లు ఎక్కువ. ఇండియా సమైక్యంగా ఉన్నది. పాకిస్థాన్ 1971లో, అత్యధిక జనాభా ఉన్న తన తూర్పు విభాగాన్ని కోల్పోయింది. తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా ప్రభవించింది. ఇండియా విధిగా ప్రతి ఐదేళ్ల కొకసారి ఎన్నికలు నిర్వహిస్తోంది. అధికారానికి వివిధ రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీదుతున్నాయి. పాకిస్థాన్‌లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలి, ఫలితాలు ఎలా ఉండాలన్న విషయాన్ని సైనికాధికారులు నిర్ణయిస్తారు! పాకిస్థాన్ కంటే ఇండియా ఎందుకు మెరుగ్గా, సమున్నతంగా ఉన్నది? తమ మత ఔన్నత్యం ఉత్కృష్టమైనది కనుక ఇస్లాంపై స్వతస్సిద్ధ, ఆధిక్యత కలిగి ఉన్నదని, ఇదే భారత్ సమున్నతికి కారణమని హిందూ మత దురభిమానులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. సత్యమేమిటి? అది భిన్నంగా ఉన్నది.భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య (భారత రిపబ్లిక్) పితామహులు, మాతృమూర్తులు మత దురభిమానాన్ని తోసిపుచ్చారు. మత ప్రాతిపదిక ఆధిక్యతావాదాలను తిరస్కరించారు. ఇదే మనలను పాకిస్థాన్‌కు భిన్నంగా ప్రగతిశీల బాటలో నిలిపింది. భారత రాజ్యాంగం పురాతన హిందూ రాజరిక పాలనా నమూనాలను తిరస్కరించింది. ఒక వ్యక్తి, ఒక ఓటు ఆధారంగా ఉండే రాజకీయ వ్యవస్థ వైపు మొగ్గు చూపింది. కుల అసమానతలు, జెండర్ వివక్షలతో ఘనీభవించిన సంప్రదాయ సామాజిక నిచ్చెన మెట్ల వ్యవస్థను గర్హించింది. మతాన్ని రాజ్యవ్యవస్థతో మిళితం చేసేందుకు నిర్ద్వంద్వంగా నిరాకరించింది. పాకిస్థాన్ అలా చేసినప్పటికీ భారత్ తన లౌకిక, ప్రజాస్వామిక విశ్వాసాలకు పూర్తిగా కట్టుబడిపోయింది. స్వతంత్ర భారతదేశ నాయకులు ఆధునిక విజ్ఞానశాస్త్రానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. సహేతుక ఆలోచనా ధోరణులను పెంపొందించారు. ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించారు. భారత రిపబ్లిక్ సంస్థాపక విలువలు అయిన ప్రజాస్వామ్యం, బహుళత్వ వాదంను ఇండియా సదా గౌరవించలేదు, అనుసరించ లేదు. 1975%-%77 అత్యవసర పరిస్థితి కాలంలో దేశ ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు, పౌర స్వేచ్ఛలు లభించలేదు. కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు రాజ్యవ్యవస్థ హింసాకాండను చవి చూశాయి. మైనారిటీలపై మళ్లీ మళ్లీ దాడులు జరుగుతూనే ఉన్నాయిబీ విదేశీయులపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అయినప్పటికీ రిపబ్లిక్ సంస్థాపక విలువలు సుస్థిరంగా ఉన్నాయి. 1991లో లైసెన్స్%-%పర్మిట్%-%కోటా రాజ్ రద్దయిన దరిమిలా రెండున్నర దశాబ్దాలలో దేశంలో అద్వితీయమైన అభివృద్ధి జరిగింది. ఇండియా కనుక సంకుచిత ప్రాతిపదికలపై ప్రాంతాల వారిగా చీలిపోయినా, నిరంకుశ పాలనలో ఉండిపోయినా, లేక మత రాజ్యంగా పరిణమించినా ఆ అద్భుత ఆర్థిక ప్రగతి సాధ్యమయ్యేది కాదు. ప్రచ్ఛన్నయుద్ధానంతర పరిస్థితులు ఆర్థిక పురోగతికి కల్పించిన అవకాశాలను పాకిస్థాన్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఎందుకని? దేశ రాజకీయాలలో సైన్యం జోక్యం పెరిగిపోవడం, పాకిస్థానీయుల దైనందిన జీవితాలలో ఛాందసవాద ఇస్లాం ప్రభావం పెరిగి పోవడమే అందుకు కారణాలు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించడం, ఒసామా బిన్‌లాదెన్‌కు ఆశ్రయమివ్వడం, అణ్వస్త్రాల వ్యాప్తికి కీలకంగా తోడ్పడడం మొదలైనవి అంతర్జాతీయ సమాజంలో పాకిస్థాన్ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. భారత్, పాకిస్థాన్‌లు పూర్తిగా భిన్న బాటల్లో నడిచినప్పటికీ ప్రపంచ దేశాలు ఇప్పటికీ కొన్నిసార్లు రెండిటినీ ఒకే గాటన నిలబెడుతున్నాయి.

ప్రతి విషయంలోను ఉభయ దేశాలను కలిపి ప్రస్తావిస్తున్నాయి! కశ్మీర్‌పై మూడు యుద్ధాలు జరగడమే అందుకొక ప్రధాన కారణం. అయితే ఈ శతాబ్ది తొలినాళ్ల నాటికి భారత్ అన్ని విధాల అసాధారణ పురోగతి సాధించడంతో 'ఇండో%-%పాక్' ప్రశ్నపై తర్జనభర్జనలు ఆగిపోయాయి. ఇండియా తన అద్భుత పురోగతితో ఫలప్రదంగా పాకిస్థాన్‌తో తనను కలిపి చూసే ధోరణుల నుంచి బయటపడింది. అదే సమయంలో ఇండియాను చైనాతో కలిపి ప్రస్తావించడం ప్రారంభమయింది. 'చిండియా' అనే భావన బాగా ప్రాచుర్యం పొందింది. అయితే ఇండియా ప్రజాస్వామిక సంప్రదాయాలు, బహుళత్వవాద విలువల కారణంగా జపాన్, ఉత్తర అమెరికా, యూరోపియన్ దేశాల ప్రభుత్వాల, ప్రజల, మదుపుదారుల మద్దతును విశేషంగా పొందింది. అయితే ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి, దానికి మన ప్రభుత్వ ప్రతిస్పందన ఫలితంగా భారత్, పాకిస్థాన్‌ల గురించి కలిపికట్టుగా మాట్లాడడం మళ్లీ ప్రారంభమయింది. భారత్ సమున్నతిని తక్కువ చేసే విధంగా హైఫనేషన్‌ను మళ్లీ ఉపయోగిస్తున్నారు. భారత్, పాకిస్థాన్ అని విడివిడిగా కాకుండా భారత్%-%పాకిస్థాన్ అని ప్రస్తావిస్తున్నారు! భారత్, పాకిస్థాన్‌లు సమ స్థాయి దేశాలు అన్నట్టుగా డోనాల్డ్ ట్రంప్ స్పష్టాతి స్పష్టంగా మాట్లాడటం ప్రారంభించారు ఆ రెండూ 'గొప్ప' దేశాలనీ, రెండిటితోను తనకు మంచి సంబంధాలు ఉన్నాయనీ, కాల్పుల విరమణకు ఇరు దేశాల నాయకులను ఒప్పించానని, సరైన తీరులో ఉంటే వాణిజ్యం కొనసాగిస్తానని చెప్పానని ట్రంప్ వెల్లడించారు. పుండు మీద కారం చల్లినట్లగా కశ్మీర్‌పై 'వెయ్యి' సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధం విషయమై రెండు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు మధ్యవర్తిత్వం నెరపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ తెలిపారు. ట్రంప్ వాచాలుడు, అహంకారి, చంచల స్వభావి. అయితే ప్రపంచ అతి సంపన్న, మహాశక్తిమంతమైన దేశానికి అధ్యక్షుడు. ఆ దేశంతో మనకు కీలకమైన ఆర్థిక, రాజకీయ సంబంధాలు ఉన్నాయి. కనుక ఆయన మాటలు ఎంత ఆషామాషీగా ఉన్నప్పటికీ మనం గంభీరంగా వినాలి. వాటిపై ఆలోచించాలి. అయితే అంతర్జాతీయ మీడియా జగత్తులో భారత్, పాకిస్థాన్‌లను హైఫన్ (భారత్%-%పాకిస్థాన్)తో ప్రస్తావించడాన్ని ఉపేక్షించకూడదు. ఈ నెల 10వ తేదీన భారత్, పాకిస్థాన్‌ల మధ్య చెలరేగుతున్న ఘర్షణల నేపథ్యంపై 'ఫైనాన్సియల్ టైమ్స్' ఒక విపుల కథనాన్ని ప్రచురించింది. దాని శీర్షిక : '%ఱషశీ తీవశ్రీఅస్త్రఱశీబం ర్‌తీశీఅస్త్రఎవఅ ఎశ్రీఖంష్ట్ర%' ప్రస్తావిత ఇద్దరు వ్యక్తులు అసీమ్ మునీర్, నరేంద్ర మోదీ! తమ పౌరులకు మెరుగైన జీవన స్థితిగతులను సమకూర్చడంలో పాకిస్థాన్ కంటే ఇండియా అన్ని విధాల ఉన్నతస్థాయిలో ఉందనడంలో సందేహం లేదు. అయినప్పటికీ మనకు మనం ఒక ప్రశ్న వేసుకునితీరాలి: ఇటీవలి సంవత్సరాలలో మనం తిరోగమించలేదూ? అమెరికా పూర్వ అధ్యక్షులు జార్జి బుష్, బరాక్ ఒబామా, జో బైడెన్ ఎప్పుడైనా భారత్, పాకిస్థాన్‌లను జోడించి ప్రస్తావిం చారా? కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపుతామని ప్రతిపాదించారా? మన్మోహన్‌సింగ్, నరసింహారావు, రాజీవ్‌గాంధీ, దేవెగౌడ లేదా అటల్ బిహారి వాజపేయిలలో ఎవరినైనా %=వశ్రీఅస్త్రఱశీబం ర్‌తీశీఅస్త్రఝఅ%' అని ఫైనాన్సియల్ టైమ్స్ ఎప్పుడైనా ప్రస్తావించిందా? నిజానికి ఇండియా గత దశాబ్దంలో తిరోగమించిందని ఒక చరిత్రకారుడుగా, ఒక పౌరుడుగా నేను సునిశ్చితంగా వాదిస్తాను. ఇప్పటికీ మనం జాతీయ స్థాయిలోను, రాష్ట్రాల స్థాయిలోను ఎన్నికలను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నాము.

అయితే ఆ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయమై న్యాయసమ్మతమైన సంశయాలు ఉన్నాయి. మీడియా చాలవరకు ప్రభుత్వ ప్రచారానికి ఒక ప్రధాన ఆలంబనగా ఉయోగపడుతోంది. రెగ్యులేటరీ, దర్యాప్తు సంస్థలు అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల గవర్నర్లు జాతీయ పాలక పక్షానికి అనుకూలంగా ఉంటూ సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారు. ప్రధానమంత్రి వ్యక్తిపూజ బ్రహ్మాండంగా వర్ధిల్లుతోంది%-% ప్రజల సొమ్ముతో సుమా! ఈ ఆరాధనా భావం మన ప్రజాస్వామ్య ప్రమాణాలను మరింతగా భ్రష్టుపరిచింది. మన ప్రజాస్వామ్యం అంతకంతకూ మరింత లోపభూయిష్టమవుతోంది. మన లౌకికవాద, బహుళత్వవాద విలువలపై దాడులు తీవ్రమవుతున్నాయి. ఇటీవల పాకిస్థాన్‌తో సంఘర్షణ సమయంలో అధికారప్రతినిధిగా ఒక ముస్లిం మహిళా సైనికాధికారిని నియమించడంలో ఉన్న ప్రతీకాత్మక విలువ, ఒక సీనియర్ బీజేపీ నాయకుడు ఆమెను అగౌరవపరుస్తూ చేసిన వ్యాఖ్యలతో, వ్యర్థమైపోయింది. ఇటీవలి సంవత్సరాలలో నోయిడా మీడియా, హిందూత్వవాదులు ఉధృతం చేసిన ముస్లిం వ్యతిరేక విష ప్రచారం రాబోయే నెలల్లో తగ్గిపోతుందో లేదో వేచి చూడవలసి ఉంది. పహల్గాం ఉగ్రవాద దాడి దరిమిలా కశ్మీర్ లోయలో అనేక మందిని అకారణంగా అరెస్ట్ చేశారు. పలువురి గృహాలను బుల్డోజర్‌తో కూల్చివేశారు. కశ్మీరీలకు సంతోషప్రదమైన భవిష్యత్తును, అవి సూచిస్తున్నాయా? పహల్గాం ఘటన, దాని పర్యవసానాల పట్ల అంతర్జాతీయ సమాజం ప్రతిస్పందనలు మనకు నేర్పుతున్నదేమిటి? భారత్‌ను పాకిస్థాన్‌తో జోడించి మాట్లాడేందుకు మళ్లీ జరుగుతున్న ప్రయత్నాలకు మనమెలా ప్రతిస్పందించాలి? నిరాలోచనపరుడు అయిన యుద్ధోన్మాది 'అర్బన్ నక్సల్స్'ను నిందిస్తాడు. బాధితుడి మనస్తత్వాన్ని ప్రదర్శిస్తాడు. ఆ తరువాత ఇండియా ఇప్పుడూ ఎప్పుడూ విశ్వగురుగా ఉండిపోతుందని ప్రకటిస్తాడు. ఆలోచనాశీలి అయిన దేశభక్తుడు ఆత్మపరిశీలన చేసుకోవడం ప్రారంభిస్తాడు. నిరంకుశ పాలనా ధోరణులు, మెజారిటేరియనిజం పెచ్చరిల్లిపోవడాన్ని గత దశాబ్దం చూసింది: ఇదే ఇండియాను పొరుగుదేశంతో పోల్చేందుకు పురిగొల్పుతోంది. కనుక మనం జాగ్రత్తగా ఆత్మపరీక్ష చేసుకోవాలి. మన రిపబ్లిక్ సంస్థాపక విలువలు అయిన ప్రజాస్వామ్యం, బహుళత్వవాదంకు పునరంకితమయ్యేందుకు కాలం మించి పోయిందా అనే ప్రశ్న వేసుకోవాలి.

# గ్రూప్‌-1పై పోరాటం ఆగదు

గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్తుంటే.. కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిన సంక్షేమ సర్కారును తీసుకొస్తారేమోనని ప్రజలంతా ఆశించారు. కానీ, రేవంత్‌రెడ్డి నేతృతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను కాలదన్ని తెలంగాణలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ రాజ్యాన్ని తీసుకొచ్చింది. ఈ నయా ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ విధ్వంసం జరుగుతున్నది. ప్రశ్నించినవారిపై దాడులు, అక్రమ కేసులు, నిర్బంధాలు నిత్యకృత్యమయ్యాయి. తాజాగా టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్‌-1 పోస్టుల భర్తీలో జరిగిన అవకతవకలపై ప్రశ్నించిన నాపై కేసు పెట్టారు. గ్రూప్‌-1 పోస్టుల భర్తీలో జరిగిన తప్పులను ఎత్తిచూపిన నెల తర్వాత కేసు పెట్టడం రేవంత్ సర్కారుకే చెల్లింది.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదిలోనే 2 లక్షలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఆ పార్టీ నాయకులు ఎన్నికలకు ముందు ఊరూరా ఊదరగొట్టారు. యువత, నిరుద్యోగుల భుజాలపై మూడు రంగుల జెండాలను మోపి, వారి కష్టాన్ని నిచ్చెనగా మార్చుకొని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కొలువయ్యిండు. ఏరు దాటే దాక ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడ మల్లన్న అన్నట్టుగా అవసరం తీరాక తెప్ప తగలేశారు. కాంగ్రెస్ జెండాలు మోసి మోసి యువత భుజాలపై అయిన పుండ్లపై కారం చల్లారు. కొత్త గా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోగా.. దేశంలో ఎక్కడా లేని విధంగా కొలువులు వద్దని ధర్నాలు, రాస్తారోకోలు రాష్ట్ర యువత చేస్తున్నారని ఊరూవాడా చాటింపు వేస్తున్నారు. అంతకుముందు నిరుద్యోగ భృతి వట్టి మాటేనని ఉపముఖ్యమంత్రి భట్టి తేల్చేశారు.భారీ గ్రూప్‌-1 నోటిఫికేషన్ ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పి, గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 503 పోస్టులకు 60 పోస్టులను కలిపి తమ ఘనతగా ప్రచారం చేసుకున్నది. క్రెడిట్‌ది ఏముందిలే.. యువతకు కొలువులు వస్తే చాలని అనుకున్నాం. కానీ, కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి, పోస్టులు పెంచుతామని చెప్పి.. పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించలేకపోయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం, టీజీపీఎస్సీ ఉదాసీనత కారణంగా గ్రూప్‌-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదటి నుంచి తప్పులతడకగా మారింది.

లక్షల మంది అభ్యర్థులు రాసే నీట్, ఎప్‌సెట్ లాంటి పరీక్షలకే బయోమెట్రిక్ పద్ధతిని అమలు చేస్తుండగా, వేల మంది మాత్రమే రాసిన గ్రూప్‌-1 పరీక్షకు మాత్రం బయోమెట్రిక్ హాజరు లేకపోవడం విస్మయం కలిగిస్తున్నది. నోటిఫికేషన్‌లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని టీజీపీఎస్సీ స్పష్టంగా పేర్కొన్నది. కానీ, ఆ తర్వాత తమ అస్మదీయులకు అయాచిత లబ్ధి చేకూర్చేందుకే బయోమెట్రిక్‌ను బుట్టదాఖలు చేసింది. అందుకే పరీక్ష ముగిసిన వెంటనే 21,075 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్న టీజీపీఎస్సీ.. ఆ తర్వాత 10 మందిని అక్రమ మార్గంలో చేర్చింది.

ఆ పదిమంది పెరగడం నిజమేనని హైకోర్టు సాక్షిగా అంగీకరించిన టీజీపీఎస్సీ.. వారు ఏ ప్రాతిపదికన పెరిగారనే విషయంపై మాత్రం నోరు మెదపడం లేదు. అంతేకాదు, 20,161 మంది పరీక్షలు రాసినట్టుగా ఒకానొక సమయంలో అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నది. హాల్‌టికెట్ల విషయంలోనూ అనుమానాలకు తావిచ్చే విధంగా గందరగోళం సృష్టించింది. ప్రిలిమ్స్‌కు ఒక హాల్ టికెట్, మెయిన్స్‌కు మరో హాల్‌టికెట్ ఇవ్వడం వెనుక కూడా ఏదో కుట్ర దాగి ఉన్నది.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 మహిళా కళాశాలల్లో గ్రూప్‌-1 పరీక్షలు జరగగా.. కోఠిలోని ఐలమ్మ మహిళా కళాశాల పరీక్షా కేంద్రంలో మాత్రమే ప్రత్యేకంగా మహిళా అభ్యర్థులను కేటాయించారు. ఇక్కడ రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా సుమారుగా 563 మంది పరీక్ష రాసినట్టు తెలుస్తున్నది. అయితే, ఎక్కడా లేని విధంగా ఈ ఒక్క పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసినవారిలో సుమారు 10 శాతం మంది అభ్యర్థులు గ్రూప్‌-1 కొలువులను కొల్లగొట్టారు. ఈ ఒక్క పరీక్షా కేంద్రం నుంచి సుమారు 60-70 మంది వరకు సెలక్ట్ అవ్వగా, ఇతర ప్రాంతాల్లోని 40కి పైగా పరీక్షా కేంద్రాల నుంచి ఒక్కరు కూడా సెలక్ట్ కాకపోవడం విడ్డూరం. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలు కూడా ఐలమ్మ పరీక్షా కేంద్రంలోనే పరీక్ష రాశారు. ఆమె ఎస్టీ క్యాటగిరీలో టాప్ ర్యాంకు సాధించారు. ఈ విషయాన్ని నేను గత నెలలో ప్రెస్‌మీట్ పెట్టి ప్రస్తావించాను. అప్పుడు ఎక్కడో కూడా కులాన్ని కించపరచలేదు. కానీ, కుట్రపూరితంగా నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. గ్రూప్‌-1 టాపర్లలో చాలామంది ఒకే పరీక్షా కేంద్రంలో, అందులోనూ ఒకే గదిలో పరీక్ష రాసినట్టు అనుమానాలు ఉన్నాయి. అంతేకాదు, హాల్‌టికెట్ నెంబర్‌లోని చివరి ఒక్క అంకె తేడాతో ఒకరి వెనుక ఒకరు కూర్చున్న చాలామంది అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం కూడా అనుమానాలకు తావిస్తున్నది. మరోవైపు తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది

# పిజిఆర్ఎస్ లో అందచేసిన అర్జీల పరిష్కార స్థాయి 1100 డయల్ చేసి తెలుసుకోవచ్చు

రాజమహేంద్రవరం, తాళ్లపూడి, మే18, ప్రజాజ్యోతి న్యూస్ ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయి లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ మే 19 వ తేదీ సోమ వారం రోజున యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 - మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. అర్జీలు పరిష్కారం కోసం అర్జీదారులు%ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ % వెబ్సైట్ నందు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని తెలియ చేశారు.జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్,మునిసిపల్ , మండల కేంద్రంలో మే 19 ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ఫిర్యాదు చెయ్యకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా , గతంలో అందచేసిన అర్జీల స్థాయి కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సత్వర పౌర సేవలను పొందేందుకు 9552300009 ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ప్రజలకి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు



# అరెస్టుకు మినహాయింపుతో నోటీసులు ఇచ్చాం

**క్రికెట్ బెట్టింగ్ కేసులో %ూ3,ూ%4గా యడ్ల తాతాజీ, యడ్ల నాగేశ్వరరావు : సిఐ రవికుమార్**

**తొలుత ఇద్దరు వ్యక్తుల అరెస్టు.. వారి సమాచారంతో 10 మందిపై కేసు నమోదు**

**లక్కీ ఫీలింగ్ స్టేషన్ పేరుతో రెండేళ్లలో రూ.23 కోట్లు లావాదేవీలు**

**నాలుగు బ్యాంకు ఖాతాలు సీజ్ కు నోటీసులు.. 42 ఆస్తులపై విచారణ**

పాలకొల్లు,మే- 18, ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) న్యూస్:

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన వైసీపీ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ తోపాటు యడ్ల నాగేశ్వరరావులపై ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసులో %ూ3,ూ%4గా కేసు నమోదు చేశామని, మొత్తం పదిమందిని బెట్టింగ్ కేసులు అనుమానితులుగా గుర్తించామని



పాలకొల్లు పట్టణ సీఐ కె.రవికుమార్ తెలిపారు. ఆదివారం పాత్రికేయుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. గత నెల 20వ తేదీన ఆన్లైన్ యాప్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను తొలుత అరెస్టు చేసామన్నారు. వారిచ్చిన సమాచారంతో వైసిపి నాయకుడు యడ్ల తాతాజీ, యడ్ల నాగేశ్వరరావు లపై %ూ3,ూ%4 గా కేసు నమోదు చేశామన్నారు. మొత్తం పదిమందిని అనుమానితులుగా గుర్తించామన్నారు. తాతాజీ నాగేశ్వరరావులు హైకోర్టు నుండి అరెస్టుకు మినహాయింపు బెయిల్ తీసుకోవడంతో నోటీసులు ఇచ్చామని, తదుపరి విచారణ కొనసాగుతుందని వెల్లడించారు. పాలకొల్లులో లక్కీ ఫీలింగ్ స్టేషన్ పేరుతో పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్న యడ్ల తాతాజీ క్రికెట్ బెట్టింగ్ నిమిత్తం రెండేళ్లలో రూ.23 కోట్లు లావాదేవీలు చేసినట్లుగా గుర్తించామన్నారు. వారి నాలుగు బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాల్సిందిగా బ్యాంకర్లకు నోటీసులు ఇచ్చామని స్పష్టం చేశారు. తాతాజీ నాగేశ్వరరావులకు చెందిన 42 ఆస్తులపై విచారణ చేస్తున్నామన్నారు. ఆ ఆస్తులకు సంబంధించి సబ్ రిజిస్టర్, ఇన్కమ్ టాక్స్ అధికారుల సహకారంతో లోతైన విచారణ చేస్తున్నామని వెల్లడించారు.

## మినీ మహానాడుకు స్థలాన్ని పరిశీలించిన దొన్ను దొర.

**అనంతగిరి మే. 18. ప్రజా జ్యోతి న్యూస్. .రిపోర్టర్.శంకర్.** అల్లూరి జిల్లా.అరకు వేలి మండల కేంద్రములో 20.వ తేదీన జరుగు మినీ మహానాడు ఏర్పాటుకు అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సివేరి దున్ను దొర ఆదివారం నాడు స్థల పరిశీలన చేశారు. స్థలాన్ని పరిశీలించిన ప్రాంతంలోనే మినీ మహానాడు జరుగుతుందని సమాచారం. పార్టీ శ్రేణులు గుర్తుపెట్టుకోవాలని ఆదివారం నాడు అరకు పార్టీ కార్యాలయంలో ప్రకటన చేశారు. దొర వెంట అరకుసర్పంచ్ దాసు బాబు. ఇతర నాయకులు ఉన్నారు.

## రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ ఇచ్చిన నందిగామ రూరల్ సర్కిల్ సి ఏ చవాన్

**రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి సబ్ ఇన్స్పెక్టర్ రాజు**



**కంచికచర్ల, మే 18 - ప్రజాజ్యోతి** కంచికచర్ల మండలంలోని రౌడీషీటర్లకు, అనుమానస్పద వ్యక్తులకు ఎస్సై ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీపై పోలీసు నిఘా ఉంటుందని, ఘర్షణలకు, పంచాయతీలు, సెటిల్మెంట్లకు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో మంచి వాతావరణం కోసం పోలీసులకు సహకరించాలని, రౌడీయిజం చేసినా, ప్రజలను, మహిళలను, వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రౌడీ షీటర్లు క్రమం తప్పకుండా పోలీస్ స్టేషన్కు వచ్చి సంతకాలు చేసి వెళ్ళాలని సూచించారు.

## మినీ మహానాడు విజయవంతం చేయండి

గుంతకల్లు మే 18 (ప్రజా జ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నేడు సోమవారం గుంతకల్లు పట్టణంలోని 60 అడుగుల రోడ్డులోని రాయల్ సర్కిల్ దగ్గర గల బలిజ కళ్యాణ మండపం నందు రాయల్ సోమవారం ఉదయం 10 గంటలకు మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మినీ మహానాడుకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు,గుత్తి,పామిడి మండల ఇంచార్జ్ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొంటారు. కావున గుంతకల్లు,గుత్తి,పామిడి మండలాల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

# దేశ ఆత్మ గౌరవానికి ప్రతీక ఆపరేషన్ సింధూర్

**శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించిన భారత సైన్యం**

**పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పిన భారత్**

**ఘనంగా ఆమదాలవలస లో తిరంగా కార్యక్రమం**

**జెండా చేతపట్టి ...జవాన్లకు జై కొట్టిన ఎమ్మెల్యే కూన రవికుమార్**






**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆపరేషన్సింధూర్ భారతదేశ ఆత్మ గౌరవానికి ప్రతీక అని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావం గా ఆమదాలవలస పట్టణంలో తిరంగా ర్యాలీ చేపట్టారు. ముందుగా కంచ్ర పేట జంక్షన్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కృష్ణాపురం వరకు ర్యాలీ నిర్వహించి జవాన్లకు జై కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ మన ఆడపిల్లల నుదుటి పై సింధూరాన్ని తుడిచే సాహసాన్ని ఉగ్రవాదులు చేశారని , దానికి ప్రతిగా ఉగ్రవాద ప్రధాన కార్యాల యాలనే భారత సైన్యం తుడిచి పెట్టేశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ ఏ మాత్రం భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసిందన్నారు.దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా భారత్ పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పిందన్నారు.అంతేకాకుండా అంతర్జాతీయ వేదికపై కూడా భారత్ పాకిస్తాన్ దుశ్చర్యలను బయటపెట్టిందన్నారు.అమాయక ప్రజలపై పాకిస్తాన్ క్రూరంగా వ్యవహరించిన తీరు విధానంను భారత్ ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వప్రసాద్ , మొదలవలస రమేష్ , అన్నేపి రామకృష్ణ ,తమ్మినేని తంబి,మాజీ సైనికులు, అధికారులు, ఎన్.సి.సి ,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సగంచెర్వు లో ఉపాధి హామీ శ్రామికులకు పెళ్లిరోజు భోజనాలు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి. (కొట్టి రామం) మే 18.** పాలకొల్లు మండలం తెలుగుదేశం అధ్యక్షులు కోడి విజయభాస్కర్ ఆయన సతీమణి పాలకొల్లు మాజీ జెడ్పిటిసి కోడి విజయలక్ష్మిలు ఆదివారం తమ పెళ్లిరోజును సగంచెర్వు గ్రామానికి చెందిన శ్రామికుల మధ్య ఆనందం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులకు విందు భోజనాలు పెట్టారు. పాలకొల్లు నియోజకవర్గంలోని గ్రామాలలో వేసవి తీవ్రత దృష్ట్యా మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాలతో ఉపాధి హామీ శ్రామికులకు టీడీపీ కూటమి నాయకులు ప్రతిరోజు మజ్జిగ ఇస్తున్నారు. అదే స్ఫూర్తితో కోడి విజయభాస్కర్ దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా ఉపాధి శ్రామికులకు భోజనాలు పెట్టినందుకు వారికి ఉపాధి హామీ శ్రామికులు కృతజ్ఞతలు తెలిపారు.



## మట్టపర్రులో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి న్యూస్. (కొట్టి రామం.) మే 18.** పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని మట్టపర్రులో ఆదివారం ఉపాధి హామీ పనులలో పాల్గొన్న శ్రామికులకు తెలుగుదేశం కూటమి నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ దొమ్మేటి శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాలను అనుసరించి ఎండల తీవ్రత దృష్ట్యా మట్టపర్రులో ఉపాధి హామీ శ్రామికులకు పని సమయంలో టీడీపీ జనసేన బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చెయ్యటం జరుగుతున్నదన్నారు. టీడీపీ జనసేన బిజెపి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ( ఏపీజిఇఏ) పోలవరం యూనిటీ కార్యవర్గ, ఎన్నికలు..

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీజి ఇ ఎ పోలవారం యూనిట్ ఎన్నికలు 17-05-2025 న జరిగిన నామినేషన్ల స్వీకర్ , పరిశీలన అనంతరం కార్యవర్గం ఏకంగా ఎందుకు అయిందని పరిశీలకు తెలియజేశారు. అనంతరం పోలవరం యూనిల్ అధ్యక్షులుగా యం. వెంక టేశ్వరావు, అసోసియేట్ అధ్యక్షులుగా, సిహెచ్. శ్రీనివా సబాబు, ఉపాధిక్షులుగా ఏ.శ్రీనివాస రావు, కె. బాబురావు, సిహెచ్. నాగమణి, కార్యదర్శులుగా వి-రాజా రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి గా వి. రాజారావు సంయుక్త కార్యదర్శిలుగా వి-ఆశా బేగం, కె. రాంబాబ ట్రజరర్ గా వై. వరప్రసాద్ ఎన్నికయ్యారు.ఎలక్ట్రిన్ ఆఫీసర్గా గా జిల్లా కార్యదర్శి ఎన్ వి ఎస్ రామ కృష్ణా రావు, ఎలక్షన్ పరిశీలకులుగా జంగారెడ్డిగూడెం యూనిట్ కార్యదర్శి కె ఫణీంద్ర అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా జంగారెడ్డిగూడెం యూనిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి భాను ప్రకాష్ వ్యవహరించారు.పోల వరం యూనిట్ సమావేశంలో వెంటనే మూడు డిఏ లను మంజూరు చేయాలని, పి ఆర్ సి కోసం కమిషనర్ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మినీ మహానాడు విజయవంతం చేయండి.

## సభా వేదిక : మార్కెట్ యార్డ్ కొయ్యలగూడెం

సోమవారం ఉదయం:10.00 గంటలకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు" %డ% తెలుగుదేశం పార్టీ యువ నేత మంత్రివర్యులు "శ్రీ నారా లోకేష్ ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గ కన్వీనర్ ఏపీ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ సారథ్యంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ ఏపీ ఆప్కా చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆశీస్సులతో ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో మినీ మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం జరిగింది,ఈ మినీ మహానాడు కార్యక్రమానికి పోలవరం, కుకునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, టీ నర్సాపురం, కొయ్యలగూడెం 7 మండలాల నుండి అధిక సంఖ్యలో గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు కార్యకర్తలు,నాయకులు, అభిమానులు,వివిధ హోదాలలో ఉన్న అనుబంధ కమిటీ వారు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ జడ్పీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము.


## చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి ప్రయాణికుల ఇక్కట్లు





**తాళ్లపూడి మండలం, మే18, ప్రజా జ్యోతి న్యూస్** వేసవికాలలో అప్పుడప్పుడు పడే వర్షానికే చెరువును తలపిస్తున్న తాళ్లపూడి ప్రధాన రహదారి మండల కేంద్రమైన తాళ్లపూడి ప్రధాన రహదారిలో ప్రజల ఇబ్బందులు ఇక్కట్లు వర్ణనాతీతం చుట్టుపక్కల గ్రామాల నుండి తాళ్లపూడి కి వస్తువుల కొనుగోళ్లకు వివిధ పనుల నిమిత్తం ప్రజలు వస్తూపోతూ ఉంటారు. ముఖ్యంగ మహిళలు కిరాణా మరియు వస్త్ర దుకాణాల్లో పని చేసుకోవడానికి వస్తూ ఉంటారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి తాళ్లపూడి ప్రధాన రహదారిలో నడవడానికి కూడా వీలు లేకుండా వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా దుకాణాలు అన్ని రోడ్డుకు అతి దగ్గరగా రావడం వలన డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడింది. దుకాణదారులు వాళ్ల వ్యాపారాలకు ఇబ్బంది కలగకుండా ఎవరు మట్టుకు వాళ్ళు షాపులు ఎదురుగా ఎత్తు పెంచుకోవడం వలన వర్షపు నీరు మొత్తం రహరదారిపైనే జలతాండవం చేస్తోంది. సంబంధిత అధికారులు వర్షాకాలం రాకముందే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని పలువురు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి




**బద్వేల్ మే 18 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలోని పద్మావతి కల్యాణ మండపంలో చెన్నుపల్లె శ్రీనివాసులు రెడ్డి, రుక్మిణిమ్మ దంపతుల ఏకైక కుమారుడు పవన్ తేజారెడ్డి గారి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, గంగనపల్లె పార్టీ సీనియర్ నాయకుడు గంటా రమణారెడ్డి, టేకురుపేట సర్పంచ్ రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మరియు క్లాస్ 1 కాంట్రాక్టర్ పంగా గురివి రెడ్డి, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా చించినాడ కాలువ పనులు

**కాలువ పూడిక తీత పనులు పరిశీలించిన విజయ భాస్కర్**

**పర్యటనలో అడుగడుగునా రైతులు మంత్రి రామానాయుడుకు కృతజ్ఞతలు**

**పాలకొల్లు, మే -18, ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్:** చించినాడ కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయని టిడిపి పాలకొల్లు మండల అధ్యక్షుడు, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. పెనుమదం లంక వారి పేట వద్ద చించినాడ కాలువ పూడికతీత పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పంట కాలువలు, డ్రైన్లపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. కోట్లాది రూపాయలు పూడిక తీత పనులు, రైతులకు ఉపయోగకరంగా డ్రైన్ గట్లపై గ్రావెల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. పెనుమదం లంక వారి పేట వద్ద రూ 82.75 లక్షల భయంతో చేస్తున్న పనుల విషయంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కు రైతులు కృతజ్ఞతలు తెలపడం ఎంతో సంతోషాన్నిచ్చింది అన్నారు. సాగునీటికి రైతులు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర మంత్రి రామానాయుడు కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పెనుమదం సర్పంచి తానేటి బాబురావు, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, వార్డు సభ్యులు చదలవాడ బాబురావు, బూత్ కన్వీనర్ బోసుపాముల నాగరాజు, కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘము (ఎపిజిఈఎ) గుంతకల్లు తాలూకా ఎన్నికలు




**గుంతకల్లు మే 18 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘము (ఎపిజిఈఎ) గుంతకల్లు తాలూకా ఎన్నికలు ఆదివారం పట్టణం లోని మండిబజార్ సచివాలయం లో ప్రశాంతం గా జరిగాయి జిల్లా అధ్యక్షులు గోపి కృష్ణ ఆధ్వర్యంలో లో ఎన్నికలు అధికారి రాము నాయక్, అసిస్టెంట్ ఎన్నికలు అధికారి కె.సి.నాగరాజు,ఎన్నికలు పరిశీలకుడు ఈశ్వరయ్య, బి. సంబశివమ్మ మహిళ ప్రెసిడెంట్,తిమ్మరాజు వైస్ ప్రెసిడెంట్,వరప్రసాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో తాలూకా ఎన్నికలు నిర్వహిం చారు.ఎంపిక అయినవారు. గుంతకల్లు తాలూకా యూనియన్ ప్రెసిడెంట్ గా మంజునాథ్ (సచివాలయ శాఖ),అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ సుజాత (వైద్యం), జనరల్ సెక్రెటరీ గా కళ్యాణ చక్రవర్తి (రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్),వైస్ ప్రెసిడెంట్ గా రామకృష్ణ (టీచర్),వైస్ ప్రెసిడెంట్ గా ఆదినారా యణ (సచివాలయ శాఖ),వైస్ ప్రెసిడెంట్ గా ఈశ్వరమ్మ (బీసీ వెల్ఫేర్),జాయింట్ సెక్రెటరీ గా యోగానంద (సచివాలయ శాఖ),జాయింట్ సెక్రటరీగా జయమ్మ (సేల్స్ టాక్స్) జాయింట్ సెక్రెటరీ గా అశ్విని (సచివాలయ శాఖ), జాయింట్ సెక్రెటరీ గా భాగ్యలక్ష్మి (టీచర్),జాయింట్ సెక్రటరీగా పెన్నయ్య (టీచర్), జాయింట్ సెక్రెటరీ గా రామాంజనేయులు (టీచర్), ట్రెజరర్ గా పుష్పమి (సచివాలయ శాఖ) ఎన్నికయ్యారు.

## పెద్దింటి అమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరినీ కాపాడాలని తాండ్ర సాంబశివరావు ఆకాంక్ష....



**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం ఆదివారం నల్లమోతు వారి పాలెం గ్రామంలో గ్రామదేవత అయిన పెద్దింటమ్మ అమ్మవారి కొలుపులు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మొక్కుబడి తీర్చుకున్నారు పూజ అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దింటమ్మ అమ్మవారి కృపా కటాక్షాలు మా గ్రామ ప్రజలపై మాత్రమే కాకుండా మొత్తం రాష్ట్ర ప్రజలపైనా ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నాను అని పేర్కొన్నారు గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ ఆధ్యాత్మిక విశ్వాసాన్ని పెంపొందించేలా ఆయన నిర్వహించిన ఈ పూజ కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలందుకుంది

## సచివాలయంలో ప్రపంచ సుందరీమణుల సందడి

**హైదరాబాద్:** మిస్ వరల్డ్ పోటీల నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన ప్రపంచ దేశాల అందాల భామలు.. ఇవాళ తెలంగాణ సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం బ్యాక్ డ్రాప్‌లో గ్రూప్ ఫోటో దిగిన సుందరీమణులు.. తెలంగాణ తల్లి విగ్రహానికి నమస్కరించారు. అత్యంత విశాలంగా.. అద్భుతమైన సెక్రటేరియట్‌ను చూసి ఆశ్చర్య వ్యక్తం చేసిన కంటెస్టెంట్లు.. సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. తెలంగాణ తల్లి ముందు ర్యాంప్ వాక్ చేశారు. సెక్రటేరియట్ మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు ఏర్పాట్లు చేసిన హైటీలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

## గిరిగేట్ల సమీపంలో ఉండే బ్రిడ్జి వర్షానికి కుట్టకపోవడం జరిగింది,

**నిలిచిపోయిన రాకపోకలు**




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గిరిగేట్ల గ్రామ సమీపంలో అమీనాబాద్ గ్రామానికి పోయే రహదారి కి ఉండే బ్రిడ్జి వర్షానికి కొట్టుకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం రాత్రి భారీగా వర్షం పడడంతో తుగ్గలి, ఎద్దులదొడ్డి గ్రామాల నుండి భారీ వంక రావడంతో గిరిగేట్ల సమీపంలో ఉండే బ్రిడ్జి వర్షానికి కుట్టకపోవడం జరిగింది. దీంతో పగిడిరాయి, చెన్నంపల్లి, కొత్తూరు, కడమకుంట్ల, అమీనాబాద్ గ్రామాలకి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రివేళలో బ్రిడ్జి కొట్టకపోవడంతో మరింత ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. ఆ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు దాదాపు 15 కిలోమీటర్లు దూరంలో జొన్నగిరి నుండి, మరి 20 కిలోమీటర్ల దూరంలో ఎద్దులదొడ్డి గ్రామాల నుండి వెళ్లాల్సి ఉంది. ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదిక పైన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**హిరమండలం, ప్రజాజ్యోతి న్యూస్:** దశాబ్దాల కాలం తరువాత పూర్వ విద్యార్థులు ఒకటయ్యారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పిలుచుకున్నారు. ఆడుతూ పాడుతూ ఆ నాటి స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. తులగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985-88 మూడు సంవత్సరాల 8,9,10 వ తరగతి కలిసి చదువుకున్న బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు హిరమండలం గొట్టా బ్యారేజ్ సెంటర్ లో ఒక కళ్యాణ మండలంలో ఆప్యాయంగా కలుసుకున్నారు. డాన్స్ లు , ఆట పాటలతో సరదాగా గడిపారు. వారి అల్లరి పనులను ,ఆకతాయి వేషాలను గుర్తు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత కలిసిన వీరందరూ కష్టసుఖాలు ఒకరితో ఒకరు ఒమచుకున్నారు. కొన్నేళ్లుగా కొంతమంది ఆర్దికంగా ఇబ్బంది పడుతున్నా వారి కోసం విరాళాలు సేకరించి ఆర్థిక సహాయం అందించారు. అవసరమైన సమయంలో తమతో చదువుకున్న మిత్రులు పిల్లలకు సహకారం అందిస్తామన్నారు. .ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థుల వివరాలన్నీ తెలుసుకుని అందరినీ ఆహ్వానించి కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పాఠశాలలో చదువుకోవడం వలనే మేము ఎంతో ఉన్నత స్థానాలలో ఉండి ఆర్థికంగా , సామాజికంగా ఉన్నత స్థితిలో ఉన్నామని అన్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు పాణిగ్రహ డ్రిల్ మాస్టర్ వైకుంఠ రావు, మ్యాథమెటిక్స్ బి ఈశ్వరరావు, మాస్టర్ ఇంగ్లీష్ అసిస్టెంట్ తదితరులను ఘనంగా సన్మానించారు.

## ప్రజల వద్దకే ఉచితంగా కార్పొరేట్ హాస్పిటల్ వైద్య సేవలు

**- 100 మందికి పైగా ఉచితంగా వైద్య సేవలు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సరైన వైద్య సౌకర్యాలు అందక వైద్యం కోసం ప్రజలు పట్టణాల బాట పడుతుంటారు. ఈ మేరకు ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించేందుకు శ్రీకాకుళం లైఫ్ రే హాస్పిటల్ వారు ముందుకు వచ్చారు. పొందూరు మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో కాకర్ల నర్సింగ్ హెూమ్ నందు శ్రీకాకుళం లైఫ్ రే హాస్పిటల్ వారు ఉచిత మెగా మెడికల్ క్యా%శీ%ప్ ను నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపు కు విశేష స్పందన లభించింది. గ్రామస్తులతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా లైఫ్ రే హాస్పిటల్ కి చెందిన ఆర్థోపేడిక్ డాక్టర్ కూన హేమంత్ ,గైనకాలజిస్ట్ పప్పల సౌజన్య తో పాటు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు తమ సేవలను అందజేశారు.బీపీ ,షుగర్ ,ఈ.సి.జి వంటి వాటి తో పాటు స్త్రీ సంబంధిత సమస్యలూ ,ఎముకలకు సంబంధించిన పలు సమస్యలపై సుమారు 100 మందికి పైగా తమ వైద్య సేవలు అందించి ,పలు సూచనలు అందజేశారు.అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మేజర్ ఆరోగ్య సమస్య ఉన్నవారికి శ్రీకాకుళం లో ఉన్న లైఫ్ రే హాస్పిటల్ కి రిఫర్ చేశారు. ఉచిత మెడికల్ క్యా%శీ%పు నిర్వహించడ%శీ% పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మురళిరాజు ప్రత్తిపాడు పర్యటన...




**అన్నవరం మే 18 (ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో జరిగిన బొప్పన వారి వివాహ వేడుకలో వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు బొప్పన సూరిబాబు కుమారుడి వివాహ వేడుకకు హాజరై, వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు మొదటగా గ్రామ ప్రజలు మరియు వైయస్సార్ సిపి కార్యకర్తలు ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికారు ఈ సందర్భంగా మురళిరాజు గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మురళి రాజు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,దొడ్డిపట్ల కృష్ణ,పోకనాటి వెంకటేశ్వరరావు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 20.న మండల పార్టీ అధ్యక్షులు ప్రకటన దోన్నుదొర వెల్లడి.



**అనంతగిరి మే.18.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గం మండల కేంద్రంలో 20.వ తేదీన నిర్వహించు మినీ మహానాడు కార్యక్రమంలో అరకు నియోజకవర్గం పరిధి అరకు.అనంతగిరి.డుంబ్రిగూడ. హుకుంపేట. పెదబయలు. ముంచింగి పుట్టు. మండలాల అధ్యక్షుల పదవులు ప్రకటన అరకు వేలి మినీ మహానాడు కార్యక్రమంలో వెల్లడించడం జరుగుతుందని.తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జ్ సివేరి దొన్ను దొర వెల్లడించారు. అరకు మినీ మహానాడుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు.అభిమానులు . కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## ప్రగతి మైత్రి మహిళ సంఘం అధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ ర్యాలీ

**గుంతకల్లు మే 18 (ప్రజా జ్యోతి):** ఆదివారము స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ప్రగతి మైత్రి మహిళ సంఘం అధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినము ను హెచ్ఐవి/ఎయిడ్స్ తో మరణించిన వారిని గుర్తు చేసుకుంటూ ,"మేము గుర్తించుకొంటాం,మేముమట్లాడుతాము,మేము నడిపిస్తా ము" అనే నినాదం తో హెచ్ఐవి /ఎయిడ్స్ తో మరణించిన వారి స్మృతి చిహ్నంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి,నివాలర్పించడ ము జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రతి మే మూడవ ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినమును నిర్వహించడం జరుగుతుం దని,నిర్వాహకులు ప్రాజెక్టు మేనేజర్ బి.రమేష్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమములో ఏరియా ఆసుపత్రి డాక్టర్ అశ్వక హుసేన్,ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది, ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్, డిఎస్ ఆర్ సి కౌన్సిలర్ పీరా నాయక్,ఎయన్పీ ంసిఎస్ఈ 2.%శీ% సియల్వ్ శ్రీరామీ రెడ్డి, ప్రగతి మైత్రి మహిళ సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, ఎన్ఎం నజుమున్నిసా, లక్ష్మీపతి,భూలక్ష్మి,సరస్వతి, మరియు మంగమ్మ ,సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తిరంగా యాత్ర... మన గర్వం, మన జయం



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ అంబేద్కర్ సర్కిల్ నుండి తేరు బజార్ వరకు,జరిగిన తిరంగా యాత్రలో దేశ గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన సైనికుల గౌరవార్థం... ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా... ఈ రోజు పత్తికొండ అంబేద్కర్ సర్కిల్ నుండి తేరు బజార్ వరకు,జరిగిన తిరంగా యాత్రలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కే ఈ శ్యామ్ బాబు గారు, మాజీ శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర గారు ,ఆర్మీ అధికారులు,ప్రజా ప్రతినిధులు, పోలీసులు ,మీడియా మిత్రులు , పాల్గొనడం జరిగింది. రెపరెపలాడే జాతీయ జెండాలు, దేశభక్తి గీతాలు, జాతీయత నినాదాలతో పత్తికొండ ప్రాంగణం మార్మోగింది. మన దేశ శౌర్యపరా క్రమాలను ఘనంగా చాటిన సైనికులు, త్రివిధ దళాలకు సంఘీభావంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు అమోఘం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్మీ అధికారులు, యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గుల్జార్‌హౌస్ ఘటన.. పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్:** చార్మినార్ గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతులకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహాతో కలిసి ఆయన ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. "ఈ ఘటనపై అన్ని శాఖల అధికారులతో చర్చిస్తూ, ఎప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ ద్వారా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు చెబుతున్నారు. ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ప్రమాదం గురించి సమాచారం

# బుద్ధవనం.. అసంపూర్ణం!

నల్లగొండ

ప్రపంత ప్రసిద్ధ బౌద్ధ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నాగార్జునసాగర్ వద్ద చేపట్టిన బుద్ధవనం ప్రాజెక్టు అసంపూర్ణంగా మిగిలింది. రెండు దశాబ్దాల క్రితం పునాదిరాయి వేసిన ఈ పథకం కిం ద ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలు, పనులతో పర్యాటక సందడి కనిపిస్తు న్నా, ఇంకా కీలకమైన పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధుల కొరతతో పాటు అంతర్జాతీయ బౌద్ధ సమాజం నుంచి అవసరమైన మేర మద్దతు, తో డ్పాడును కూడగట్టలేకపోవడంతో పెండింగ్ పనులకు మోక్షం కలగడం లేదు. బుద్ధు ని పుట్టుక నుంచి నిర్యాణం వరకు ప్రతీ ఘట్టాన్ని తెలియజేసేలా సాగర్‌లో స్మారక నిర్మాణాలు చేపట్టాలి. వనాలు నిర్మించడంతోపాటు బుద్ధిజం విశేషాలను తెలియజేసేలా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేసేందుకు చొరవ తీసుకోవాలనిపలువురు బుద్ధిస్టులు కోరుతున్నారు.



### కీలక నిర్మాణాలకు ముందుకు పడని అడుగు

ప్రపంచ ప్రసిద్ధ క్షేత్రంగా రూపొందించాలని భావిస్తున్న బుద్ధవనంలో బౌద్ధ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌ను ఆనుకుని ఉన్న సుమారు వంద ఎకరాల వరకు భూమిని ఇవ్వాలని నిర్ణయించారు. బౌద్ధ ప్రత్యేకతలు, ఆయుర్వేదం, కళలు, సం స్కృతి తదితర అన్ని అంశాలను ఇక్కడ బోధించాలని, అం దుకు అవసరమైన రీతిలో యూనివర్సిటీని ప్రపంచ బౌద్ధ సంస్థలతో కలిసి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయి తే ఇప్పటివరకు పలు దేశాలకు చె ందిన బుద్ధిస్టులు ఇక్కడ కు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప యూనివర్సిటీ ఏర్పాటులో కదలిక రాలేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఇందుకోసం ప్రత్యేకంగా చర్యలు చేపడితే తప్ప యూనివర్సిటీ ఏర్పాటుకు ముందడుగు పడదని స్పష్టమవుతోంది. అదేవిధంగా ఇక్కడ నిర్మించతలపెట్టిన ఆసుపత్రి, త్రీస్టార్ హోటల్ తదితర నిర్మాణాలకు కూడా ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం కాలేదు. ప్రధానంగా ఇక్కడ ప్రస్తుతం ఆరు కాటేజీలు మాత్రమే ఉం డటంతో ఇక్కడకు వచ్చే పర్యాటకులకు ఉండటానికి సరైన వసతి సదుపాయాలు లేని పరిస్థితి కొనసాగుతోంది. ఇక్కడ త్రీస్టార్ హోటల్ నిర్మిస్తే బౌద్ధ పర్యాటకులకు అనువుగా ఉంటుందనే సూచనలు వస్తున్నాయి. ఇందుకోసం ఇక్కడ 15 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారు. రామచంద్రమిషన్ తరుపున ఈ హోటల్ నిర్మించడానికి కసరత్తు జరిగినా కార్యాచరణ అమలులోకి రాలేదు. బుద్ధవనం ప్రాజెక్టు వద్ద ప్రధాన రోడ్డుకు ఆనుకుని 16 దుకాణాలతో రూ.1.60 కోట్లతో నిర్మిస్తోన్న దుకాణ సముదాయం కూడా అసంపూర్తిగానే నిలిచింది. కాంట్రాక్టర్‌కు బిల్లులు పెండింగ్ ఉండటంతో పనులు ఆగినట్లు చెబుతున్నారు. బుద్ధవనంలో పైన పేర్కొన్న కీలకమైన పనులకు ప్రభుత్వం చొరవ తీసుకుని నిధులతో పాటు, ఆయా సంస్థలు వచ్చేలా కృషి చేస్తే బుద్ధవనం ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుందనే అభిప్రాయాన్ని పలువురు బుద్ధిస్టులు వ్యక్తం చేశారు.

### ఇతర దేశాలకు భూములు కేటాయించినా ..

బౌద్ధమతం అవలంబించే శ్రీలంక, టిబెట్, అమెరికా, నేపాల్ తదితర దేశాలకు ఇక్కడ అయిదేసి ఎకరాల చొప్పున భూమి కేటాయించారు. ఆయా దేశాల బౌద్ధ సంస్థలు, పర్యాటక సంస్థలు తమ దేశాల్లోని బౌద్ధం విశేషాలను, ప్రత్యేకతలను ప్రతిబింబించే నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఈ క్షేత్రానికి అంతర్జాతీయ ప్రాధాన్యం వస్తుందని భావించారు. ఆయాదేశాల ప్రతినిధులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేసినా తమ తరుపున ఇక్కడ నిర్మాణాలేవీ ఇంతవరకు చేపట్టలేదు. ఇందుకోసం ఆయా సంస్థలు, దేశాల ప్రతినిధులను ఇక్కడికి రప్పించేందుకు అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. వారితో సంప్రదింపులు జరపాల్సి ఉందని ఈ ప్రక్రియను తక్షణం చేపట్టి ముందుకెళితేనే ఆయా దేశాల తరుపున ఇక్కడ నిర్మాణాలు చేపడతారని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సి ఉందని చెబుతున్నారు.

### ప్రశాంతతకు నెలవుగా బుద్ధవనం..

నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఆనుకుని 270 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన బుద్ధవనం ప్రాజెక్టు ప్రశాంతతకు కేంద్రంగా మారనుంది. బుద్ధుని జననం నుం చి నిర్యాణం వరకు ప్రతీ ఘట్టాన్ని ఇక్కడ వనాల రూపంలో, స్మారక స్థూపాల రూపంలో, నిర్మాణాల రూపంలో ఏర్పాటు చేస్తున్నారు. 2016లో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు ఎంట్రన్స్ ప్లాజా, ఫుడ్ కోర్టులు, ఆరు కాటేజీలు, బుద్ధ జీవితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూపవనం, మహాస్థూపం నిర్మాణాలు పూర్తయ్యాయి. 21మీటర్ల ఎత్తు, 42మీటర్ల వ్యాసంతో మహాస్థూపాన్ని నిర్మించారు. బుద్ధుని అష్టాంగమార్గాలకు గుర్తుగా దీంట్లో ఎనిమిది భాగాలు ఏర్పాటు చేశారు. ఇందులోనే మ్యూజియం, ఆడిటోరియం, లైబ్రరీ ఉన్నాయి. స్థూపం డ్రమ్, డోమ్ భాగాలపై క్లిష్టమైన శిల్పాలు చెక్కారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉండే 13 రకాల బౌద్ధ స్థూపాలను ఇక్కడ కూడా ఏర్పాటు చేశారు. వీటికోసం దాదాపుగా రూ.85 కోట్ల నిధులు వెచ్చించారు. ప్రస్తుతం రూ.25కోట్ల అంచనావ్యయంతో డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో డిజిటల్ లైబ్రరీ, మ్యూజియం ఏర్పాటు చేస్తారు. బుద్ధునికి సంబంధించిన 2500 పైచిలుకు జీవిత చిత్రాలను డిజిటలైజ్ చేసి ఇక్కడ పర్యాటకులకు ప్రదర్శిస్తారు. ప్రస్తుతం నిర్మించిన వనాలు, స్థూపాలు, మహాస్థూపంతో పర్యాటకులు వస్తున్నా ఇంకా కీలకమైన నిర్మాణాలు జరగకపోవడం, వచ్చే పర్యాటకులు ఉండేందుకు అవసరమైన వసరులు, సదుపాయాల కల్పనకు శాశ్వత ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ఇక్కడ పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, ప్రత్యేకదృష్టితో ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని బుద్ధిస్టులు పలువురు తెలిపారు

# ఆ రకమైన కులగణన జరపాలి!



కుల గణన డిమాండును మొదటి నుండీ చాలా తీవ్రంగా నిరాకరిస్తూ వస్తున్న బీజేపీ ఇప్పుడు తానే ఆ పని చేస్తాను అంటోంది. ఒకవేళ ఎన్ని కల్లో లబ్ధి కోసమే తన విధా నాన్ని మార్చుకుందను కున్నా సరే ఇది గొప్ప నిర్ణయం. దీనిని అన్ని రాజకీయ పార్టీలు, పౌర సమాజం తప్పక మెచ్చుకోవాలి. అయితే, సామా జిక న్యాయం దిశగా చేసే ప్రయాణంలో కులగణన అనేది తొలి అడుగు మాత్రమే. ఇది ఒక పరికరమే కానీ పరిష్కారం కాదుబీ సాధనమే కానీ సమా ధానం కాదు. వర్తమాన భారతదేశం ఎదుర్కొంటున్న సామాజిక సంక్షోభాన్ని కొలవడానికీ,అందులోని అపార వైవిధ్యాన్నీ, సంక్లిష్టతను అర్థం చేసుకోవడానికీ కులగణన ఒక్కటే సరిపోదు. రాజకీయ ఆర్థిక, సామాజిక, కుల మత గణన జరగాలి. కులగణన వల్ల దేశంలో ఏ కులస్థులు ఎంత మంది ఉన్నారో తెలుస్తుంది. ప్రభుత్వంలోనో, ప్రభుత్వరంగ సంస్థల్లోనో ఈ కులాలన్నింటికీ ఎంతెంత శాతం రిజర్వేషన్లు కల్పించాలి అన డానికి ఒక ప్రాతిపదిక ఏర్పడుతుంది. ప్రభుత్వా నికి నిజాయితీ ఉంటే ఈ కేటాయింపుల్ని వెంటనే అమలు చేయనూవచ్చు. ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉన్న కులాలే రిజర్వేషన్ అవకాశాలను దక్కించుకోగలుగు తాయనేది అందరికీ తెలిసిన సత్యం. ఇది హిందూ సమాజానికే కాక ముస్లిం సమాజానికి కూడ వర్తిస్తుంది. ఇక ముందు ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వంటి అమూర్త, సామూహిక ఉను కులు ఉండవు. చాకలి, సాలె, వడ్రంగి, లద్దాఫ్. నూర్ బాషా, సంబన్, రెల్లి వంటి నిర్దిష్ట కులాలు మాత్రమే ఉంటాయి. ఇటీవల ఎస్సీలను మూడు విభాగాలుగా వర్గీకరించారు. ఇక ముందు ఈ వర్గీకరణ కూడా ఉండదు. ప్రతి కులానికీ వాళ్ళ జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్ ఇవ్వాల్సిఉంటుంది. దేశంలో ముస్లిం సమాజం మీద సాగుతున్న వివక్ష మరీ క్రూరంగా తయారయ్యింది. ముస్లిం సమాజాన్ని రాజకీయ, ఆర్థిక, సాంస్కృతికరంగాల్లో నయా అస్పృశ్యులుగా మార్చేశారు. కొన్ని కీలకమైన ఉద్యోగాలను వారికి నిష్ఫేధితమైన విగా మార్చారు. వాళ్ళ చేతివృత్తుల్నీ, వ్యాపారా లనూబీ ఓలా, ఊబర్, స్విగ్గీ, జొమాటోలు వంటి వాటిలో చిరు ఉద్యోగాలను సహితం బహిష్కరించాలంటూ ఏలినవారి కాల్బలం ప్రకటనలు చేస్తు న్నది. రోడ్డు పక్కన జీవనాధారాన్ని ఎంచుకున్న చిరువ్యాపారుల్ని హింసిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో నిత్యం మనం చూస్తున్నాం. ఉపాధి కల్పనలో ప్రభుత్వ ఉద్యోగాలు అనేవి సంఖ్య రీత్యా చాలా పరిమితమైనవి. ప్రభుత్వరంగ సంస్థలు క్రమంగా ప్రైవేటుపరం అయిపోతు న్నాయి. అంటే, అక్కడా అవకాశాలు తగ్గిపోతు న్నాయి. అప్పుడు ప్రైవేటు రంగంలోనూ రిజర్వే షన్లు కల్పించాలి అనే డిమాండు సహజంగానే ముందుకు వస్తుంది. దానికి ప్రభుత్వం సిద్ధమా? కార్పొరేట్లను ప్రభుత్వం ఒప్పించ గలుగుతుందా?దేశ సంపద ఏ సమూహాల్లో తగ్గిపోతున్నది, ఏ సమూహాల్లో పోగవుతున్నది అనేది ప్రాణప్రద మైన అంశం. టెలీకమ్యూనికేషన్స్, ఐటీ, రెన్యూవ బుల్ ఎనర్జీ, మౌలికరంగ నిర్మాణాలు, ఇ%-%కామర్స్, డిజిటల్ ఎకానమీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మా స్యూటికల్, హెల్త్ కేర్, ఆయిల్%-% గ్యాస్, పెట్రో కెమి కల్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, గనులు, సహజ వన రులు, కార్పొరేట్ విద్యా సంస్థలు తదితర రంగాల్లో ఇప్పుడు సంపద సృష్టి అవుతున్నది. వీటి యాజ మాన్యంలో సమస్త కులాలకు స్థానం కల్పిస్తారా? అణగారిన సమూహాలను ఎప్పటిలానే సేవకులుగా కొనసాగించి ప్రాతినిధ్యం కల్పించాం అంటారా? వర్తమాన భారత దేశంలో రెండు పరస్పర విరుద్ధ పరిణామాలు ఒకే సందర్భంలో సాగు తున్నాయి. ఒకవైపు సంపద వేగంగా పెరుగుతోందిబీ మరోవైపు పేదరికం అంతకన్నా వేగంగా పెరుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి అంచనా ప్రకారం 2025లో భారత స్థూల జాతీయోత్పత్తి నాలుగున్నర ట్రిలియన్ డాలర్లను మించుతోంది. త్వరలో జర్మనీని అధిగమిస్తుందనే అంచనా ఉంది. ‘ఆక్స్ ఫామ్ సంస్థ ఇటీవల ప్రకటించిన‘ఇండియా రిపోర్టు %-% 2024’లో దిగ్భ్రాంతి కలిగించే అనేక అంశాలున్నాయి. మొత్తం జాతీయ సంపదలో 77 శాతం ఓ పది శాతం ధనికుల చేతుల్లో ఉందట. 40 శాతం జాతీయ సంపద కేవలం ఒక్క శాతం ధనికుల చేతుల్లో ఉందట. 50 శాతం జనాభాకు జాతీయ సంపదలో కేవలం 3 శాతం మాత్రమే దక్కుతున్నదట. అంటే పేద రికం ఏ స్థాయిలో ఉందో అంచనా వేయవచ్చు.సంపద పంపిణీలో అసమానత్వం అత్యధికంగా ఉన్న దేశాల్లో ఇండియా ఒకటి. విచిత్రం ఏమిటంటే, మన రాజ్యాంగ ఆదర్శాల్లో సామ్య వాదం కూడా ఉంది. 39వఅధికరణం భౌతిక వనరుల పంపిణీలో సమానత్వాన్ని పాటించాలని ఆదేశిస్తుంది. ఉమ్మడి పౌరస్మృతిని అమలుపరచా లని రాజ్యాంగం అదేశిస్తున్నదంటూ రెండేళ్ళ క్రితం బీజేపీ చాలా హంగామా చేసింది. అటు ఆదే శిక సూత్రాల్లోనేగాక, ప్రధాన ఆదర్శాల్లోనూ ఉన్న సామ్యవాదం గురించి మాత్రం ఆ పార్టీ మాట్లాడడం లేదు.

## తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ శ్రేణులు....

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో చేరిక....




**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గ చూపుతున్న నేతలు తాజాగా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కొత్త నందయపాలెం గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ, అట్ల అయ్యప్ప రెడ్డి ఉప సర్పంచ్ ఎట్రా వెంకట రెడ్డి సహా 200 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు ఈ కార్యక్రమం ఆదివారం కర్లపాలెం మండలంలోని టీడీపీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మెల్యే స్వయంగా కొత్తగా పార్టీలో చేరిన నేతలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలన నచ్చక, రాష్ట్ర ప్రజలు మార్పు కోసం చూస్తున్నారని తెలిపారు 2024 ఎన్నికల తరువాత ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తున్నాయని చెప్పారు పెద్దఎత్తున నేతలు టీడీపీలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. పార్టీకి వృద్ధి తేవడంలో ఇలాంటి నాయకుల పాత్ర ముఖ్యమైందీ అని పేర్కొన్నారు అలాగే పార్టీలోకి చేరిన సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు కార్యకర్తలకు పూర్తి సహకారం అందిస్తూ మండల అభివృద్ధికి అవసరమైన అన్ని మద్దతులను కల్పిస్తామని తెలిపారు అంతేకాకుండా వారి కుటుంబాలకు కూడా అండగా నిలబడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు

## శాకాంబరిగా గరగలమ్మ అమ్మవారు

**పోదూరులో అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**కూరగాయలతో ప్రత్యేకంగా దర్శనమిచ్చిన అమ్మవారు**



**పోదూరు, మే -18, ప్రజాజ్యోతి న్యూస్:** భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నిరాజనాలు అందుకుంటున్న పోదూరు గ్రామ దేవత గరగలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. పూజల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. కూరగాయల వర్తకుడు మండ నాగరాజు కుమారులు బాల వెంకటకృష్ణ, చైతన్యలు 320 కేజీల కూరగాయలు, 70 కేజీల కరివేపాకు, వివిధ కూరగాయలు పండ్లతో అమ్మవారిని అలంకరించారు. పోదూరు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామ ఆడపడుచులు శాఖంబరి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈనెల 21వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించును ఉన్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రతి జన సైనికుడికి బీమా ప్రయోజనం: హరీష్ బాబు

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ

ఉమ్మడి జిల్లాల సంయుక్త కార్యదర్శి, మండల అధ్యక్షుడు హరీష్ అందచేత





**పోదూరు, మే- 18, ప్రజాజ్యోతి, (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్:** ప్రతి జన సైనికుడికి బీమా ప్రయోజనం అందించటమే జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కార్యచరణ చేపట్టారని పశ్చిమగోదావరి సంయుక్త కార్యదర్శి రావి హరీష్ బాబు అన్నారు.పోదూరు పార్టీ కార్యాలయంలో ఆదివారంజనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్స్ పంపిణి ఆయన చేశారు. ఈ పబ్లి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.మండలంలోని 8 గ్రామాలలో సభ్యత్వ నమోదు బాధ్యత తీసుకున్న వాలంటీర్స్ కిట్స్ అందించామన్నారు. సభ్యత్వ నమోదు చేయించుకున్న ప్రతి జన సైనికుడికి ఎవరికి కిట్ వారికి అందిస్తామని స్పష్టం చేశారు.బీమా ఉద్దేశాన్ని ప్రతి జన సైనికుడికి అర్థమయ్యే విధంగా ప్రతి వాలంటీర్ తెలియ చెప్పాలని సూచించామన్నారు.ఈ కార్యక్రమంలోఎనిమిది గ్రామాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**తిల్లపూడిలో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట పూజలకు హాజరైన విజయభాస్కర్**



**పాలకొల్లు, మే -18, ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్:** పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో ముత్యాలమ్మ,శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు విశేషాలంకరణ చేశారు. తిల్లపూడి పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఈ క్రమంలో టిడిపి పాలకొల్లు మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం

కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన పరిపాలన ఆమోదం.

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

**ఏలూరు, మే 18:** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేవలం ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పరిపాలన ఆమోదం లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు, చేబ్రోలు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్న ప్రదేశాలను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం పర్యవేక్షించడం వల్ల రాష్ట్రంలోనే మొదటి సారి ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీ తెలిపారు. భీమడోలు, కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు వద్ద రూ. 450 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ఓబిల నిర్మాణం ఆరేడు నెలల్లో ప్రారంభమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. వీటి నిర్మాణం వల్ల రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి నిరీక్షించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మిగిలిన రైల్వే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. రైల్వే సమస్యలు పరిష్కరించాలని అడిగిన వెంటనే సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ



కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరుకు శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ధర్మరాజు , టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం చర్చిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇతరత్రా అభివృద్ధి పనులను ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎంపీ మహేష్ కుమార్ పనిచేస్తున్నారని తెలిపారు. .

## ప్రముఖ పారిశ్రామిక వేత్త సత్తి శ్రీనివాసరెడ్డి కి పితృ వియోగం



**తూర్పుగోదావరి జిల్లా మే 18:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన సత్తి సూరారెడ్డి ( 90 సంవత్సరాలు) ఆకస్మికం మృతి చెందినారు. వీరికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు కుమారులు సత్తి కొండారెడ్డి, సత్తి శ్రీనివాస రెడ్డిలు రైస్ మిల్లు వ్యాపారంలో ప్రసిద్ధి గాంచి యున్నారు. సత్తి సూరారెడ్డి గ్రామంలో కమ్యూనిటీ హాలు, దేవాలయాల నిర్మాణం గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి ఉన్నారు వీరి నేతృతంలో పొలమూరు, కానేడు, బిక్కవోలు గ్రామ లలో నిర్మించిన రైస్ మిల్లులు ద్వారా అనేక మందికి ఉపాధి కల్పించినారు. సూరారెడ్డి మరణంపట్ల స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి ఇన్చార్జి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డిల తో పాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేశారు. వారిలో మాజీ ఎమ్మెల్యేలు సత్తి సూర్యనారాయణరెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి, పుదుచ్చేరి మాజీ మంత్రివర్యులు మల్లాడి కృష్ణారావు,తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్ గజల్ శ్రీనివాస్,బుద్ధవరపుచారిట్రబుల్ ట్రస్ట్ ఇన్ చార్జి సత్తి నాగిరెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, సంతాపం తెలియజేసి సూరారెడ్డిసేవలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు.

## పుష్కర్ ఘాట్ నుండి కోటిపల్లి బస్టాండ్ వరకు
# తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే నల్లమిల్లి.





**తూర్పుగోదావరి జిల్లా మే 18:** పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు తెహల్గాంలో భారత పౌరులపై అమానుషంగా కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్న నేపధ్యంలో భారత సైన్యం పాక్ ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిగిన కేవలం 25 నిమిషాల వ్యవధిలో మన సైన్యం సామాన్య పౌరుల ప్రాణాలకు నష్టం జరుగకుండా సుమారు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా భారతదేశ సైనిక సంపత్తి, శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడం జరిగింది. భారతదేశం సైనికసంపద కలిగియుండి, ఆర్థికంగా మూడో స్థానానికి ఎగబాకడంతో భారతదేశాన్ని అస్థిరపరచాలని, దేశ సామర్థ్యాన్ని సవాల్ చేయాలని కుట్ర జరగడం దానిని ప్రధాని మోడి నేతృత్వంలో సమర్ధవంతంగా త్రిప్పికొట్టడం జరిగింది. ప్రపంచదేశాలు కోరడంతో భారత్ యుద్ధాన్ని విరమించడం జరిగింది. సింధుజలాలను పాకిస్థాన్ కి వెళ్ళకుండా చేయడంతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవడంతో మనమొదటి విజయంగా సాధించాం. తరువాత భారత మహిళల నుదుటి సింధూరాలను చెరిపిన పాక్ ఉగ్రవాదాన్ని తుదముట్టించడానికి ఆపరేషన్ సింధూర్ పేరుతో జరుపుతున్న పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్న నేపధ్యంలో రాజమండ్రిలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులతో కలసి తిరంగా ర్యాలీ నిర్వహించారు.

## నాలుగు రోజులు పాటు జరిగే జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలకు ఏర్పాట్లును పరిశీలిస్తున ఎమ్మెల్యే నల్లమిల్లి





**ఉమ్మడి తూర్పు గోదావరి రిపోర్టర్ మే 18:** అనపర్తి మండలం రామవరంలో మే 21- మే 24 వరకు శ్రీ నల్లమిల్లి సుబ్బిరెడ్డి కళామందిరం లో నల్లమిల్లి మూలారెడ్డి నాటక పరిషత్ ఆధ్వర్యంలో నల్లమిల్లి మూలారెడ్డి నాటక పరిషత్ అధ్యక్షులు,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించే జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలకు సంబంధించిన ఏర్పాట్లును పరిశీలించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి మూలారెడ్డి నాటక పరిషత్ సభ్యులు,అనపర్తి మండలం,రామవరం గ్రామాల కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## అనంతలో 19న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, మే 18:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోఈనెల 19వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఊరు దేవర కార్యక్రమం లో పరిటాల శ్రీ రామ్

పరిటాల సునీత



**ధర్మవరం మే 18:** గంగంపల్లి నసనకోట వెంకటాపురం గ్రామాల ఊరు దేవర కార్యక్రమం సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ధర్మ వరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ మరియు పరిటాల కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు దేవర కొలుపుల కార్యక్రమం లో పాల్గొన్న చమన్ అన్న తనయుడు డా. ఉమర్ ముక్తార్ తదితరులు టీడీపీ, పరిటాల అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి గుర్తైన వారిపట్ల ప్రేమ జాలి చూపాలి....



**ధర్మవరం మే 18 :** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గుర్తైన వారి పట్ల ప్రేమతో కూడిన సంఘీభావం తెలపాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రిక, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై కేతన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ ఎయిడ్స్ స్టాండిల్ లైట్ మెమోరియల్ దినోత్సవం పురస్కరించుకొని చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ సంఘీభావం తెలియపరిచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం "అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ దినోత్సవ" ర్యాలీ ను పట్టణ పురవీధులలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం 'మే' నెల మూడవ ఆదివారం నాడు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నాము అని తెలిపారు.
ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం మేము గుర్తించుకుంటాం ,మేము మాట్లాడతాం, మేము నడిపిస్తాం అని తెలిపారు. కావున వీరందరికీ మనము సంఘీభావం తెలియజేస్తూ,వారి కుటుంబ సభ్యుల బాధను నయం చేద్దాం...అని తెలియజేసారు. అదేవిధంగా హెచ్.ఐ.వి సోకి మరణించిన వారిని స్మరించుకొని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ లైట్ డే ను నిర్వహించామని తెలియజేసారు. ఈ సందర్భంగా హెచ్.ఐ.వి సోకిన వ్యక్తులను వివక్షకు గురిచేయరాదని తెలియజేసారు. ఏదో ఒక రోజు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధికి నివారణ నివారణ/ నియంత్రణ వస్తుందని అదే విధముగా ఈ వ్యాధి సోకిన వారు ఎవరైనా సరే దృఢంగా ఉండాలని ఆశిస్తూ... హెచ్.ఐ.వి. పాజిటివ్ వ్యక్తుల పట్ల , హెచ్.ఐ.వి. విభాగంలో పనిచేయు ఉద్యోగుల పట్ల వివక్షత చూపకుండా ఉండాలని తెలిపారు. మా విన్నపము. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కాలేజీ సర్కిల్ వరకు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోమెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రిక ఐ సి టి సి కౌన్సెలర్ వనమాల, ల్యాబ్ టెక్నీషియన్ భార్గవి ,టిబియూనిట్ బాషా, శక్తి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణమ్మ, వైద్య వైద్య సిబ్బంది ,యువర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన 617వ తాళ్లపాక అన్నమాచార్యులు వారి జయంతి వేడుకలు





**తిరుపతి మే 18:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు వారి 617వ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి . ఈ సందర్భంగా అన్నమాచార్య కళామందిరంలో సంగీత సభ, హరికథ జరిగింది. తిరుపతికి చెందిన శ్రీ కె.ఉదయభాస్కర్ బృందం ఉదయం 9 గం.లకు సంగీత సభలో "అప్పని వరప్రసాది అన్నమయ్య", "అదివో అల్లదివో శ్రీహరి వాసము" కీర్తనలను ఆలపించారు. ఉ.10.30లకు అన్నమాచార్య ప్రాజెక్టు విశ్రాంత హరికథా భాగవతారిణి శ్రీమతి జంధ్యాల కృష్ణ కుమారి బృందం "తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత కథ"ను హరికథగా చెప్పారు. అంతకుముందు ఉదయం 8:00 గంటలకు శ్రీ కోదండ రామస్వామి వారి ఆస్థానం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోష్టి గానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు విశ్రాంత గాయకులు శ్రీమతి.కె.వి.విశాలక్ష్మీ బృందం సంగీత సభ జరుగుతుంది. రాత్రి 7 గంటలకు శ్రీమతి జి.ఎన్.కె.సీతాలక్ష్మీ బృందం హరికథ గానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ సి.లత, అసిస్టెంట్ లు పి.కృష్ణమూర్తి, శ్రీమతి కోకిల, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్లకు పంచగవ్యాదివాసము, క్షీరాభిషేకం

ప్రధాన మూర్తులకు యాగశాలలో మహాశాంతి స్నపన తిరుమంజనం, పంచశయనాదివాసము, హోత్ర ప్రశంసము



**విజయవాడ మే 18 :** విజయవాడ రూరల్ నున్నలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో నాలుగు రోజులుగా జరుగుతున్న అష్టబంధన, మహా సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉత్సవ మూర్తులకు పంచగవ్యదివాసం, క్షీరాదివాసం నిర్వహించారు. కుంభాభిషేకాన్ని పురస్కరించుకుని పోలారెడ్డి శివారెడ్డి (వెంకటరెడ్డి), కోటేశ్వరమ్మ దంపతులు శ్రీ రుక్మిణీ, సత్యభామ, వేణుగోపాలస్వామి పంచలోహ విగ్రహాలను (ఉత్సవమూర్తులను) కుంభకోణం నుంచి ప్రత్యేకంగా తెప్పించి దేవదాయ, ధర్మదాయశాఖకు అందజేశారు. కుంభాభిషేక కార్యక్రమాలలో భాగంగా ఆలయ అర్చకుడు రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలో రుత్వికులు ఉత్సవమూర్తులకు పంచగవ్యాదివాసం, క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం హోమము, వాస్తు హోమము, ఆదివాస హోమము నిర్వహించారు. అలాగే మహాశాంతి కుంభ అభిమంత్రణ, మహాశాంతి హోమము, ప్రధాన మూర్తులకు మహాశాంతి స్నపన తిరుమంజనం, పంచశయనాదివాసము, హోత్ర ప్రశంసము సర్వదేవతార్చన, నీరాజనం నిర్వహించారు. నాలుగో రోజున ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, కుంభారాధన వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా పూజా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## గ్రామ పొలితో ముగిసిన
# శ్రీ నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు





- చివరి రోజు వైభవంగా సాగిన కార్యక్రమాలు
- వెంకటాపురంలో భారీ స్థాయిలో విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్
-అతిథులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్, సిద్దార్థ

**అనంతపురం మే 18:** ఐదు రోజులపాటు ఎంతో వైభవంగా సాగిన శ్రీ దుర్గమాంబ జాతర మహోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. చివరి రోజు గ్రామ పొలి కార్యక్రమంతో వేడుకలు ముగిసాయి. దాదాపు 64 ఏళ్ల తర్వాత శ్రీ నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు నిర్వహించడం ఇదే తొలిసారి. సుమారు నెలరోజుల పాటు మూడు గ్రామాల ప్రజలు ఎంతో కష్టపడి ఏర్పాట్లు చేశారు. ఐదు రోజులపాటు దుర్గమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, పోతురాజుల స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం కూడా వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ స్వయంగా దగ్గరుండి ఈ జాతర మహోత్సవాల్ని నిర్వహించారు. ప్రతి కార్యక్రమంలోనూ పరిటాల కుటుంబం పాల్గొంటూ నసనకోట, వెంకటాపురం, గంగంపల్లి గ్రామాల ప్రజలను ఐక్యం చేసి జాతర మహోత్సవాలను నిర్వహించారు. చివరి రోజు గ్రామ పొలి అనంతరం మూడు గ్రామాల్లో విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చాలా ఏళ్ల తర్వాత జాతర మహోత్సవం జరగడంతో ప్రతి ఇంట్లోనూ బంధువుల సందడి కనిపించింది. వెంకటాపురంలో భారీ స్థాయిలో విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, సిద్దార్థ స్వయంగా అథితులకు భోజనం వడ్డించారు. కర్ణాటకకు చెందిన మాజీ మంత్రి వెంకటరమణప్ప, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ తో పాటు పలువురు ప్రముఖులు కూడా చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. 800 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఆలయ విశిష్టతను తెలిపే విధంగా ఈ జాతర మహోత్సవాలు జరిగాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. నెలరోజుల పాటు కష్టపడ్డ ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇకనుంచి జాతర మహోత్సవాలు తరచుగా జరుగుతుంటాయని వారు వెల్లడించారు. దుర్గమాంబ ఆశీస్సులతో మూడు గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు...

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఎన్ టి ఆర్ జిల్లా కు పతకాలు..



**విజయవాడ,మే18.:** ఈ నెల 16 నుంచి 18 వరకు చిత్తూరు డి ఎస్ ఎ స్టేడియం లో జరిగిన అండర్17 రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఎన్ టి ఆర్ జిల్లా రెజలర్లు పతకాలు సాధించారని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఇంచార్జి కార్యదర్శి డి.శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు.16 జిల్లాలు పాల్గొన్న ఈ పోటీల్లో బి.నిహారిక బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైందని తెలిపారు.అదేవిధంగా బి.కుమార్, శరణ్య,మోహన వంశీ రజిత పతకాలు,శివనాగ లక్ష్మి,అభిషేక్ , హేమంత్ సాయి,శైలజ లు కాంస్య పతకాలు సాధించారు.రెజ్లింగ్ లో జిల్లా రెజలర్లు ఈ ఏడాది అన్ని విభాగాలలో రాష్ట్ర స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారని ,నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహించారని తెలిపారు.జిల్లా జట్లకు జి.భార్గవ సాయి గణేష్ కోచ్ గా, జి బిళ్ల హరి సాయి సహాయక కోచ్ గా వ్యవహరిస్తున్నారని శ్రీనివాస్ తెలిపారు.

## భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, మే 18:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోరానున్న వారం రోజులు రాష్ట్రంలో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దూర ప్రాంతాలు ప్రయాణించకండిని తెలిపారు, నేడు, రేపు పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 40కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలం ప్రధాన కేంద్రంలో, డివిజన్ ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని తెలిపారు, పకృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కంట్రోల్ రూమ్ నెంబర్ 08555 289039 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పై ప్రకటనలో తెలిపారు.

## దేశ భక్తి ఉట్టిపడేలా
# నంద్యాలలో తిరంగా యాత్ర






భారత్ వైపు చూసే తీవ్రవాధులు ఎక్కడ దాగి ఉన్న వెతికి వేటాడి చంపడమే ఇండియన్ ఆర్మీ లక్ష్యం.

**నంద్యాల్ మే 18:** అందమైన సుందర కాశ్మీర్ ను చూసి వద్దాం అనుకున్న పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపితే తీవ్రవాదలు కాశ్మీర్ లోని పహాల్గాం లో దాడి చేసి మత పరంగా విభజించి కేవలం హిందువులను వారి పిల్లలు, భార్యల ముందే అతి దారుణంగా హత్య చేయడం ఎంతో భాధేస్తోందని, ఇలాంటి ముష్కరులకు భూమి మీద బ్రతికే అర్హత లేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాధులపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అద్భుతంగా విజయం సాధించిన సందర్భంగా ఆదివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో భారీ తిరంగా ర్యాలీ నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాధాలతో ఉత్సహంగా సాగి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ లోనే సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేసి, అమర జవాన్ మురళీ నాయక్ కు, పహాల్గాం మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, పాకిస్తాన్ పై భారత్ ముందు యుద్ధం మొదలు పెట్టలేదన్నారు. అయితే భారత్ జోలికి వస్తే తాటా తీస్తామని భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారని. ఆపరేషన్ సింధూర్ ఇది టైటిల్ మాత్రమేనని అసలు సినిమా ముందుందని మన రక్షణ, హోం మంత్రులు ఇప్పటికే చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాధులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందని, ఈ తిరంగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, ఎన్ సి సి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## ఫోటో జర్నలిస్ట్ తిరుపతి వారి ఇంట పెళ్లి సందడి

**విజయవాడ మే 18:** సీనియర్ ఫోటో జర్నలిస్ట్ (ది హిందూ) శ్రీ తిరుపతి విజయకుమార్ సోదరుడు సీనియర్ ఫోటోగ్రాఫర్ కీ. శే. నారాయణబాబు - శ్రీమతి శ్రీదేవి దంపతుల కుమారుడు చి. ప్రేమ్ రాజన్.....బాపట్ల జిల్లా ఎస్ ఎల్ గుడిపాడు వాస్తవ్యులు చి.ల. సౌ. నాగమణి ల వివాహం గుంటూరు అరెండల్ పేట హొటల్ వి రాయల్ పార్క్ లో ఆదివారం ఉదయం వైభవం గా జరిగింది.వివిధ రంగాల ప్రముఖులు, రాజకీయ పక్షాల నేతలు, జర్నలిస్టులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చిన్నారులలో వచ్చే సీజనల్ వ్యాధులకు తల్లి తండ్రుల శ్రద్ధ అవసరం!

చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. ఎస్. వెంకటరెడ్డి



**ధర్మవరం మే 18:** ప్రస్తుతం చిన్నారులలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తల్లి తండ్రులు శ్రద్ధ వహించాలని ధర్మవరం చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. ఎస్. వెంకట రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులు చిరు తిండ్లు అనగా కుర్ కుర్ తినడం వల్ల ప్రయోజనం లేదని పోషకాహార%శీ% తినిపించాలన్నారు. సెల్ వాడడం చిన్నారులకు అలవాటు చేయవద్దని ఆయన సూచించారు.చక్కని అలవాట్లు చిన్నారులకు ఆరోగ్యం తెచ్చి పెడతాయని పోషక విలువలు కలిగిన ఆహారం వారికి ఇవ్వాలని ఆయన అన్నారు. ఐస్ క్రీమ్, కూల్ డ్రింక్స్ వలన చిన్నారులకు ప్రయోజనం లేదన్నారు.

## ఇస్కాన్ లో ముగిసిన ఆధ్యాత్మిక శిబిరం టీఎంసీ సభ్యులు కృష్ణ మాధవ్ దాస్.




**ధర్మవరం మే 18:** పట్టణంలోని ఇస్కాన్ లో సమ్మర్ క్యాంపు ముగిసిందని శ్రీ సత్యసాయి జిల్లా ఇస్కాన్ డిఎంసి సభ్యులు కృష్ణ మాధవ్ దాస్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు దశ అవతార వేషధారణ ప్రదర్శించారు. అనంతరం భగవద్గీత శ్లోకాలను పఠించారు. బృందావనములో శ్రీకృష్ణుడి నాటకం కూడా ప్రదర్శించారు. తదుపరి హరినామ సంకీర్తన నృత్యంలో చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పూరీ జగన్నాథ బలదేవ సూత్రధారులను ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ డోనర్ నల్లపేట శంకరయ్య రిటైర్డ్ తాసిల్దార్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బాసటగా టిడిపి సభ్యత్వం నమోదు ఇన్సూరెన్స్ భీమా చెక్కు



**తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ మే 18:** అనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కాటేటి సుధాకర్ ప్రమాదవశాత్తు మరణించారు. వారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు (ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్) ప్రమాద భీమా ద్వారా రూ. 5,00,000/- చెక్కును తెలుగు దేశం పార్టీ యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి చేతులు మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో కుతుకులూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



**తిరుపతి మే 18:** టీటీడీ శ్రీ బాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకానికి ఆదివారం రూ.20 లక్షలు విరాళం అందింది. వైజాగ్ లోని హిందూస్తాన్ అసోసియేట్స్ కు చెందిన శ్రీ మస్తాన్ రావు ఈ విరాళం అందించారు. ఈ మేరకు దాత విరాళం డీడీని తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు.



# జుట్టు తెల్లబడి ఇబ్బంది పడుతున్నారా..

## ఈ చిట్కాలను పాటిస్తే సహజసిద్ధంగానే జుట్టు నల్లగా మారుతుంది..

ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే జుట్టు తెల్లగా అయ్యేది. కానీ ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారు కూడా జుట్టు తెల్లబడే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. పోషకాహార లోపం, ఒత్తిడి, దీర్ఘకాలిక వ్యాధులు ఉండడం, ఆందోళన, కాలుష్యం, తగినన్ని నీళ్లను తాగకపోవడం, నిద్ర సరిగ్గా లేకపోవడం వంటి అనేక కారణాల వల్ల జుట్టు తెల్లబడే సమస్యను చిన్న వయస్సులోనే ఎదుర్కొంటున్నారు. అయితే ఇందుకు ఖరీదైన చికిత్సలు చేయించాల్సిన పనిలేదు. పలు చిట్కాలను పాటిస్తే చాలు.. తెల్లబడ్డ జుట్టును సహజసిద్ధంగా నల్లగా మార్చుకోవచ్చు. దీంతోపాటు శిరోజాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఒత్తుగా పెరుగుతాయి. చుండ్రు నుంచి సైతం విముక్తి లభిస్తుంది.

**ఉసిరి ముక్కలతో..**

కొన్ని ఎండిన ఉసిరి ముక్కలను తీసుకుని ఒక కడాయిలో వేయాలి. అందులోనే కాస్త కొబ్బరినూనె లేదా నువ్వుల నూనెను ముక్కలు మునిగే వరకు పోయాలి. తరువాత వాటిని బాగా మరిగించాలి. దీంతో కాసేపటికి నూనె నల్లగా మారుతుంది. తరువాత స్టవ్ ఆఫ్ చేసి ఆ నూనెను వడబోసి సీసాలో నిల్వ చేయాలి. దీన్ని జుట్టుకు రాసి 2 గంటలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరగడమే కాదు, తెల్లగా ఉన్న జుట్టు సహజసిద్ధంగా నల్లగా మారుతుంది. అలాగే ఉసిరిక పొడిలో హెన్నా పొడి, పెరుగు కలిపి మిశ్రమంగా చేసి దీన్ని జుట్టుకు రాసి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తున్నా కూడా సమస్య తగ్గుతుంది.

### బ్లాక్ టీ లేదా కాఫీ..

బ్లాక్ టీని తయారు చేసి దాన్ని జుట్టుకు బాగా మర్దనా చేయాలి. గంట సేపు అయ్యాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తున్నా కూడా తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవచ్చు. అలాగే బ్లాక్ కాఫీ కూడా బాగానే పనిచేస్తుంది. దీన్ని కూడా జుట్టుకు పట్టించి 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. దీంతో కూడా శిరోజాలు సహజసిద్ధంగా నల్లగా మారుతాయి. ఒక కడాయిలో కొబ్బరినూనెను వేసి అందులో కొన్ని కరివేపాకులను మునిగేలా వేసి మరిగించాలి. ఆకులు నల్లబడ్డాక స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమాన్ని చల్లార్చాలి. అనంతరం దీన్ని వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. దీన్ని జుట్టుకు రాత్రి పూట మసాజ్ చేసి మరుసటి రోజు ఉదయం తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే తప్పక ఫలితం కనిపిస్తుంది.

### ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయల నుంచి జ్యూస్‌ను తీయాలి. దీన్ని జుట్టుకు నేరుగా మర్దనా చేయాలి. 60 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. అవసరం అయితే కాస్త పెరుగు లేదా నిమ్మరసం కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని తరచూ రాస్తుంటే చుండ్రు తగ్గుతుంది. శిరోజాలు నల్లగా మారుతాయి. బీరకాయలను చిన్న ముక్కలుగా కట్ చేసి ఎండలో ఎండబెట్టాలి. అనంతరం వాటిని కొబ్బరినూనెలో వేసి నల్లగా అయ్యే వరకు మరిగించాలి. తరువాత ఆ నూనెను సేకరించి నిల్వ చేసుకోవాలి. ఈ నూనెను తరచూ రాస్తుంటే తెల్లబడ్డ జుట్టు మళ్లీ నల్లగా మారుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా తయారవుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల శిరోజాలను నల్లగా మార్చుకోవడమే కాక జుట్టును ఒత్తుగా, దృఢంగా పెరిగేలా చేయవచ్చు.

# డయాబెటిస్ ఉన్నవారికి వరం ఈ ఆకులు..

పొడపత్రి ఆకు.. దీన్నే కేరళ జిన్సెంగ్ అని, బ్రహ్మ మూలిక అని కూడా పిలుస్తారు. ఈ మొక్క మన దేశంలోని పశ్చిమ కనుమల్లో ఎక్కువగా పెరుగుతుంది. కేరళలో ఈ మొక్కలు మనకు ఎక్కడ చూసినా కనిపిస్తాయి. ఆయుర్వేదంలో ఈ మొక్క ఆకులను ఎంతో పురాతన కాలం నుంచే ఉపయోగిస్తున్నారు. ఈ మొక్క ఆకులు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పొడపత్రి ఆకులను నేరుగా తినవచ్చు. లేదా రసం చేసి కొద్ది మొత్తాల్లో తాగవచ్చు. పొడ పత్రి ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలసట, నీరసం తగ్గుతాయి. ఒత్తిడి, ఆందోళ నుంచి ఉపశమనం లభిస్తుంది. పొడపత్రి ఆకులను తీసుకోవడం వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఇందుకు గాను ఆకులను రాత్రి పూట తినాల్సి ఉంటుంది.



**ఆర్థరైటిస్ నొప్పులకు..**

పొడపత్రి ఆకుల్లో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ ఆకులను తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గిపోతాయి. పొడపత్రి ఆకుల్లో బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉన్నాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంతోపాటు కణాలను రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పొడపత్రి ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. అందువల్ల ఈ ఆకులను తింటే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.


**డయాబెటిస్ సమస్యకు..**

పొడపత్రి ఆకుల్లో యాంటీ ఫాటిగ్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తింటే ఎంతటి నీరసం, అలసట అయినా త్వరగా తగ్గిపోతాయి. మళ్లీ చురుగ్గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. పొడపత్రి ఆకుల్లో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. కనుక ఈ ఆకులను తింటే నరాల బలహీనత తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొడపత్రి ఆకులను షుగర్ ఉన్నవారికి వరంగా చెప్పవచ్చు. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ క్రమంగా తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఈ ఆకులను తిన డం వల్ల పిండి పదార్థాలు నెమ్మదిగా రక్తంలో కలుస్తాయి. దీంతో షుగర్‌ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవచ్చు.

**జాగ్రత్త అవసరం..**

పొడపత్రి ఆకులను నేరుగా తినవచ్చు. లేదా రసం తీసి తాగవచ్చు. కానీ స్వల్ప మొత్తాల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఇది వ్యక్తి శరీర తత్వం, ఉన్న వ్యాధిని బట్టి మారుతుంది. కనుక ఈ ఆకులను వాడాలనుకుంటే ఆయుర్వేద వైద్యుల సలహా తీసుకోవాలి. ఒకటి లేదా రెండు ఆకులను తినడం, ఒక టీస్పూన్ రసం సేవించడం సురక్షితంగా భావిస్తారు. పలు రకాల ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ పొడపత్రి ఆకులను విరివిగా ఉపయోగిస్తారు. రాత్రి పూట పొడపత్రి ఆకులను పాలతో తీసుకుంటే పురుషులకు మేలు జరుగుతుంది. గాయాలు, పుండ్లు, చర్మ సమస్యలను తగ్గించేందుకు కూడా ఈ ఆకులను ఉపయోగించవచ్చు. కొద్దిగా పేస్ట్‌లా చేసి ఈ ఆకులను రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా తగ్గుతాయి. అయితే అలర్జీలు ఉన్నవారు ఈ ఆకులను వాడకూడదు.

# హైబీపీని అదుపులో ఉంచుకుందాం ఇలా!



హైబీపీ అనేది జీవనశైలికి సంబంధించిన ఓ ఆరోగ్య సమస్య. ఇది ఒకసారి కనిపించాక ఇక దాదాపు బాధితుల జీవితకాలమంతా హైబీపీ వాళ్ల జీవనాన్నీ, అలవాట్లను ప్రభావితం చేస్తుంది. సాధారణంగా నార్మల్‌గా 120 / 80 ఉండాల్సిన బీపీ కొలత అంతకంటే ఎక్కువగా ఉండటాన్ని హైబీపీ లేదా హైపర్‌టెన్షన్‌గా చెబుతారు. హైబీపీ ప్రధానంగా జన్యు కారణాల వల్లనే వస్తుంది. అయితే వాళ్ల జీవ నశైలిలో భాగంగా వాళ్లు తీసుకునే ఆహారం, దేహానికి దొరికే వ్యాయామం అలాగే వాళ్లు అనుభవించే ఒత్తిడి... ఇవన్నీ హైబీపీ వచ్చేందుకు కారణమవుతుంటాయి.

నివారణ ఇలా...

ఆరోగ్యకరమైన జీవనశైలితో హైబీపీని చాలావరకు నివారించవచ్చు. అదెలాగో చూద్దాం. ఆహారంలో సోడియమ్ మోతాదులు ఎక్కువగా తీసుకోవడం నేరుగా బీపీని పెంచుతుంది. అందుకే ఉప్పు ఎక్కువగా ఉండే ప్రాసెస్‌డ్ ఆహారాలు, క్యాన్‌డ్ ఫుడ్స్, ఉప్పు ఎక్కువగా ఉండే శ్నాక్స్ వంటివి తగ్గించాలి. పొటాషియమ్ ఉండే ఆహారాలతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అందుకే పొటాషియమ్ మోతాదులు ఎక్కువగా ఉండే అరటిపండ్లు, చిలగడదుంపలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. ఆహారంతో హైబీపీని నియంత్రించడాన్ని 'డయటరీ అప్రోచ్ టు స్టాప్ హైపర్‌టెన్షన్'గా చెబుతారు. ఇందులోని మొదటి అక్షరాలను తీసుకుని సంక్షిప్తంగా ఈ పద్ధతిని 'డ్యాష్'గా పేర్కొంటారు. డ్యాష్ ఆహారాల్లో భాగంగా తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పొట్టు తీయని ధాన్యాలు, కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్‌లతో హైబీపీని నియంత్రించవచ్చు.

**వ్యాయామం ఇలా...**

ప్రతివారం కనీసం 150 నిమిషాలకు తగ్గకుండా ఏదో ఒక వ్యాయామం చేస్తుండటం మంచిది. దీర్ఘకాలిక ఒత్తిడి హైబీపీకి కారణమవుతుంది. అందుకే ఒత్తిడిని అదుపు చేసేందుకు యోగా, ధ్యానం, శ్వాసవ్యాయామాల వంటి ప్రక్రియలు అనుసరించడం మేలు. మద్యం, పొగతాగే అలవాట్లు హైబీపీని మరింత ప్రేరేపిస్తాయి. అందుకే ఆ అలవాట్లకు దూరంగా ఉండటం మంచిది. అంతేకాదు... పొగతాగని వారితో పోలిస్తే పొగతాగేవా రిలో... రక్తనాళాల్ని పెళుసుగా మార్చే 'అథెరో స్క్లెరోసిస్' అనే సమస్య 10 ఏళ్ల ముందుగా వస్తుందని అనేక అధ్యయనాల్లో తేలింది.

**మరికొన్ని ఇతర సూచనలు...**

స్థూలకాయం ఉన్నవారు బరువు తగ్గించుకోవాలి. దాంతో బీపీ ముప్పు గణనీయంగా తగ్గుతుంది. రోజూ కనీసం 7 -9 గంటలు కంటినిండా నిద్రపోవాలి. ఇక క్రమం తప్ప కుండా బీపీ పరీక్షించుకుంటూ ఉంటూ దాన్ని బట్టి జీవన శైలిలో మార్పులు చేసుకుంటూ ఉండాలి. హైబీపీ ఉన్నవా రు క్రమం తప్పకుండా డాక్టర్ సూచించిన మోతాదులో మందులు తీసుకుంటూ ఉండాలి. డాక్టర్‌కు చెప్పకుండా మానేయడం సరికాదు. చివరగా... బీపీ రీడింగ్‌ను క్రమం తప్పకుండా ఖచ్చితమైన రీతిలో చూసుకుంటూ, దాన్ని అదుపులో ఉంచుకోవడం ద్వారా సుదీర్ఘకాలం పాటు మామూలుగానే జీవించడం సాధ్యమవుతుంది.

# ప్లీజ్..నో సప్లిమెంట్స్..! మై ప్లేట్ ఫర్ ది డే మెనూ..

మీకు విటమిన్ ఇ లోపం ఉంది.. మీకు ప్రోటీన్స్ సరిపోవడం లేదు.. ఈ సప్లిమెంట్స్ తీసుకోండి.. అంటూ సూచించే వైద్యులు, పోషకాహార నిపుణులతో పాటు వాటిని వినియోగించే నగరవాసులూ పెరిగిపోయారు. ఈ నేపథ్యంలో సప్లిమెంట్స్‌ను అతిగా వినియోగించవద్దని హైదరాబాద్ నగరానికి చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) ఇటీవల నిర్వహించిన ఓ పరిశోధన ఫలితం ఆధారంగా సూచిస్తోంది. అధిక సప్లిమెంట్స్ వాడకం హానికరం అంటున్న ఎన్ఐఎన్.. దానికి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా సూచిస్తోంది. బలవర్ధకమైన ఆహారాల నుంచి దొరకని పోషకాలను సప్లిమెంట్లు/మాత్రలు/క్యాప్సూల్స్ అందిస్తాయి అనేది నిజమే అయినా కొన్ని పోషకాలను సప్లిమెంట్‌లుగా తీసుకోవడం వల్ల ఇతర పోషకాల సహజ శోషణకు ఆటంకం కలుగుతుందని ఎన్ఐఎన్ హెచ్చరిస్తోంది. రోజువారీ పోషకాహార అవసరాలను తీర్చడానికి సప్లిమెంట్లపై అధికంగా ఆధారపడటం ఆరోగ్యానికి హానికరం అని స్పష్టం చేస్తోంది. తాము సూచించిన 'మై ప్లేట్ ఫర్ ది డే'లో సూచించిన సమతుల ఆహారం ద్వారా అందేవి మరే ఏ విటమిన్ లేదా మినరల్ సప్లిమెంట్లు అందించలేవని స్పష్టం చేస్తోంది.




**'మై ప్లేట్ ఫర్ ది డే'**

మన రోజువారీ అవసరాలకు అనుగుణంగా అన్ని పోషకాలు మన శరీరానికి అందేందుకు మై ప్లేట్ ఫర్ ది డే అనే ఆసక్తికరమైన మెనూను ఎన్ఐఎన్ రూపొందించింది. ఇది మన ఆహారంలో అవసరమైన పోషకాహార స్పష్టతను అందిస్తుంది. రోజువారీ ఆహారం కోసం వివిధ ఆహార సమూహాల ఖచ్చితమైన నిష్పత్తులను అర్థం చేసుకోవడానికి ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి 'భారతీయుల పోషక అవసరాలు' ఆధారంగా దీన్ని డిజైన్ చేశారు.

**రోజుకు 2వేల కేలరీలు.. అదే ఆరోగ్యానికి మేలు**

వ్యక్తులు(చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కాకుండా) తమ పోషక అవసరాలను తీర్చుకునేందుకు రోజుకి 2 వేల కిలో కేలరీలు/ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందని 'మై ప్లేట్ ఫర్ ది డే' చెబుతోంది. అయితే ఇది కేవలం కేలరీలు అందించే ఆహారం మాత్రమే కాకూడదని, దీనిలో శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, కొవ్వు ఆమ్లాలు, ఖనిజాలు, ప్రొటీన్లు, విటమిన్లు ఇతర బయోయాక్టివ్ సమ్మేళనాలు.. ఇలా ఆరోగ్యపరమైన అవసరాలను తీర్చడానికి సరైన నిష్పత్తిలో ఉండాలని సూచిస్తోంది.

**రోజుకి 2వేల కిలో కేలరీల ఆహారం కోసం..**

కూరగాయలు ఆకు కూరలు: 400 గ్రాములు(ముడి బరువు),
మిల్లెట్లతో సహా తృణధాన్యాలు: 260 గ్రాములు,
పండ్లు: 100 గ్రాములు,
పప్పులు/గుడ్లు/మాంసపు ఆహారాలు: 85 గ్రాములు,
గింజలు విత్తనాలు: 30 గ్రాములు,
కొవ్వులు నూనె: 27 గ్రాములు,
పాలు/పెరుగు: 300 మి.లీ.

**స్నాక్స్.. ఆరోగ్యకరంగా..**

అవసరమైన కేలరీలకు మించకుండా స్నాక్స్ తినడం వల్ల నష్టం లేదు. కొన్ని రకాల స్నాక్స్ బరువు తగ్గడానికి సహకరిస్తుంది అంటున్నారు పోషకాహార నిపుణులు డాక్టర్ రోహిణి పాటిల్. స్నాక్స్‌గా ఆయన గుప్పెడు కాలిఫోర్నియా ఆల్మండ్స్ సూచిస్తున్నారు. ఈ బాదంలో ప్రోటీన్, మెగ్నీషియం, విటమిన్ ఇ జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుండె ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం, బరువు నిర్వహణకు ఇవి బెస్ట్, అలాగే నూనె లేకుండా వండిన మూంగ్ దాల్ చిల్లా బరువు తగ్గడానికి అనుకూలమైన మరొక చిరుతిండి. మూంగ్ దాల్(పెసర పప్పు)లో పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, రాగి పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియ, గుండె ఆరోగ్యం రెండింటికీ మంచిది. పెసర శనగల మొలకలతో తయారైన భేల్‌లో రుచికరమైన స్నాక్. దోసకాయ, టమోటాలు, పచ్చి మామిడి, నిమ్మరసంతో కలిపిన మొలకలు, భేల్ ఫైబర్, విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది.

**శోషించే ఆహారమే.. మేలు**

ఆరోగ్యకరమైన సహజ ఆహారాలను శరీరం బాగా గ్రహిస్తుంది. అంతేకాకుండా అవి ఎక్కువ జీవ లభ్యతను కలిగి ఉంటాయి. విటమిన్లు ఖనిజాల తీవ్రమైన కొరతతో బాధపడుతున్న వ్యక్తుల కోసం, అన్ని సూక్ష్మపోషకాలు, బయోయాక్టివ్ సమ్మేళనాలు, ఫంక్షనల్ ఫుడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు మొదలైన వాటిని తగినంతగా తీసుకోవడం మంచిదని ఎన్ఐఎన్ సూచిస్తోంది. ఈ నేపథ్యంలో అన్ని పోషకాలతో కూడిన 'మై ప్లేట్ ఫర్ ది డే' ఎలా ఉండాలో డిజైన్ చేసి అందిస్తోంది.

## బిజినెస్

# టాటా ఏస్‌లో కూడా ఈవీ వెర్షన్.. మార్చుకోవడం చాలా సింపుల్

### 24 గంటల్లో 8000 బుకింగ్స్.. ఒకేరోజు 150 కార్ల డెలివరీ




జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇటీవల.. 'విండ్సర్ ప్రో' పేరుతో పెద్ద బ్యాటరీ ప్యాక్ కలిగిన ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేసింది. మార్కెట్లో కొత్తగా విడుదలైన ఈ కారు.. కస్టమర్లను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో కొనుగోలు చేయడానికి ఎగబడ్డారు. కంపెనీ కూడా డెలివరీలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే.. బెంగళూరులోని 150 మంది కస్టమర్లకు ఒకేసారి విండ్సర్ ప్రో డెలివరీలు చేసింది. ఈ కారు కోసం బుకింగ్స్ ప్రారంభించిన కేవలం 24 గంటల్లోనే 8,000 బుకింగ్‌లను పొందిన ఎంజీ విండ్సర్ ప్రో.. ప్రారంభ ధర రూ. 17.49 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ కొత్త వెర్షన్ చూడటానికి దాదాపు స్టాండర్డ్ మోడల్ మాదిరిగా ఉన్నప్పటికీ.. కొన్ని సూక్ష్మమైన అప్డేట్స్ పొందింది. కొత్త అల్లాయ్ వీల్స్, టెయిల్‌గేట్‌పై ఏడీఏఎస్ బ్యాడ్జ్, లైట్ కలర్ ఇంటీరియర్ వంటివి ఇందులో కొత్త అప్డేట్స్ అని తెలుస్తోంది. సెలాడాన్ బ్లూ, అరోరా సిల్వర్, గ్లేజ్ రెడ్ వంటి కొత్త కలర్ ఆప్షన్లలో లభించే ఎంజీ విండ్సర్ ప్రో.. 52.9 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ద్వారా 449 కిమీ రేంజ్ అందిస్తుందని కంపెనీ ధ్రువీకరించింది. ఇప్పటికే దేశీయ మార్కెట్లో అమ్మకానికి ఉన్న 'ఎంజీ విండ్సర్' 38 కిలోవాట్ బ్యాటరీ ద్వారా 332 కిమీ రేంజ్ అందించేది. ఎక్కువ రేంజ్ కావాలని కోరుకునే వారి కోసం కంపెనీ ఇప్పుడు 52.9 కిలోవాట్ బ్యాటరీతో లాంచ్ చేసింది.

### తక్కువ ఖర్చు.. ఎక్కువ లాభం.. లక్షాధికారులను చేసే 7 వ్యాపారాలు



నేటి మహిళలు ఇంటి పని చేయడమే కాకుండా తమంతట తాముగా సంపాదించుకోవాలని కూడా కోరుకుంటారు. ఆమె తన సొంత నిర్ణయాలు తీసుకునేలా ఆర్థికంగా బలంగా ఉండాలని కోరుకుంటుంది. నేటి యుగంలో ఇంట్లో కూర్చొని కూడా అనేక రకాల చిన్న వ్యాపారాలను ప్రారంభించవచ్చు. అటువంటి వ్యాపారంలో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. ఇంటి పనులతో పాటు దీన్ని సులభంగా చేయవచ్చు. వంట, కుట్టుపని, రాయడం, ఆన్‌లైన్ పని వంటి అనేక ఎంపికలు ఉన్నాయి. వీటి ద్వారా మహిళలు ఇంటి నుండి సులభంగా సంపాదించవచ్చు. ఇది వారి ఇంటి బాధ్యతలను నెరవేర్చడంతో పాటు వారి ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసుకోవడానికి వారికి అవకాశాన్ని ఇస్తుంది. ఇటువంటి వ్యాపారం ద్వారా మహిళలు డబ్బు సంపాదించడమే కాకుండా వారి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవచ్చు. మీరు ఇంటి నుండి ప్రారంభించగల కొన్ని సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన వ్యాపారాలు ఉన్నాయి.




ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంత యువత కొంత మంది వస్తు రవాణాకు అనుగుణంగా ఉండే టాటా ఏస్ వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే వారికి టాటా ఏస్ నిర్వహణ ఖర్చు ముఖ్యంగా డీజిల్ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ ఖర్చును తగ్గించుకునేలా ఓ కంపెనీ ఈవీ కిట్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ ఐసీఈ ఇంజిన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి రూపొందించిన రెట్రోఫిట్ కిట్‌ను సన్ మొబిలిటీ బ్లూవీల్ భాగస్వామ్యంతో విడుదల చేసింది. ఈ కొత్త ఈవీల భారీ ధర లేకుండా ఫ్లీట్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడాన్ని సులభతరం చేస్తుందని ఆ కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. సన్ మొబిలిటీకు సంబంధించిన బ్యాటరీ స్వాపింగ్ టెక్నాల జీని సమగ్రపరచడం ద్వారా ఈ కిట్లు టాటా ఏస్ వాహనాలను మార్చుకోదగిన బ్యాటరీలతో ఎలక్ట్రిక్ యూనిట్లుగా పనిచేయడానికి వీలు కల్పిస్తాయి. తద్వారా గణనీయమైన ఖర్చు ఆదాతో పాటు కార్యాచరణ ప్రయోజనాలను పొందవచ్చు. రెట్రోఫిట్ కిట్లు మొదట ఎన్‌సీఆర్ ప్రాంతంలో అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈవీ రెట్రోఫిట్టింగ్ అంటే పెట్రోల్, డీజిల్ లేదా సీఎన్‌జీ వాహనాన్ని ఎలక్ట్రిక్ వాహనంగా మార్చే ప్రక్రియ. అంతర్గత దహన యంత్రాన్ని ఎలక్ట్రిక్ మోటారుతో భర్తీ చేసి బ్యాటరీ ప్యాక్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఈ మార్పిడిలో వాహన అసలు నిర్మాణం, డిజైన్‌ను అలానే ఉంచుతూ మోటారు, బ్యాటరీ, తరచుగా కొత్త నియంత్రణ వ్యవస్థ వంటి కొత్త భాగాలను అమరుస్తారు. ఈ విధానం బ్రాండ్-న్యూ ఈవీని కొనుగోలు చేయకుండా ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడానికి ఖర్చుతో కూడుకున్న మార్గాన్ని అందిస్తుంది. సీఎన్‌జీ వాహనాల నుండి మారుతున్న ఫ్లీట్ ఆపరేటర్లు నెలవారీ ఖర్చులో దాదాపు 30 శాతం తగ్గింపును ఆశించవచ్చు. డీజిల్ నుండి మారుతున్న వారు 40 శాతం వరకు ఆదా పొందుతారు. ఈ మార్పిడి ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా ఇప్పటికే ఉన్న వాహనాల జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. కొత్త రెట్రోఫిట్ సొల్యూషన్ ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ వైపు ప్రభుత్వ ప్రోత్సాహానికి అనుగుణంగా ఉంటుంది. బ్రాండ్-న్యూ వాహనాల్లో పెట్టుబడి పెట్టకుండా నియంత్రణ ప్రమాణాలను పాటించడానికి టాటా ఏస్ వాహనదారులకు ఆచరణాత్మక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.

## కొత్త మార్కెట్‌కు తెరలేపిన ఆర్‌బీఐ నిర్ణయం

మొబైల్ వాడకం కోవిడ్-19 తరువాత భారత్‌లో గణనీయంగా పెరిగింది. డేటా ఫర్ ఇండియా 2025 ఫిబ్రవరి నివేదిక ప్రకారం.. ఈ విషయంలో 10%-%19 ఏళ్ల వయసువారు ముందంజలో ఉన్నారు. మొబైల్ వినియోగంలో నైపుణ్యత పట్టణ ధనిక వర్గం పిల్లలకే పరిమితం కాలేదు. గ్రామాల్లోనూ పెరిగింది. ఇప్పటికే మైనర్లు పరిమితులతో కూడిన మొబైల్ వాలెట్స్, పాకెట్ మనీ డిజిటల్ వాలెట్స్, యూపీఐ సర్కిల్‌ను విరివిగా వాడుతున్నారు. 10 ఏళ్లకుపైబడిన మైనర్లు వారి సేవింగ్స్, టర్మ్ డిపాజిట్ ఖాతాలను వ్యక్తిగతంగా తెరిచి, నిర్వహించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవలే అనుమతించింది. ఈ నేపథ్యంలో డిజిటల్ పేమెంట్లు మరింత ఊపందుకుంటాయని బ్యాంకింగ్ నిపుణులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్%-%2024 (అసర్) నివేదిక ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని 14%-%16 ఏళ్ల వయసున్న 75 శాతంపైగా పిల్లలు డిజిటల్ హోమ్




వర్క్‌ను పూర్తి చేయడానికి స్మార్ట్‌ఫోన్లను విజయవంతంగా వినియోగిస్తున్నారు. విద్య, వినోద అంశాలతోపాటు, యూపీఐ పేమెంట్లకు కూడా స్మార్ట్ ఫోన్ల వాడకం పెరిగింది. ఇప్పుడు ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం ఈ వాస్తవిక పరిస్థితికి అద్దం పడుతోంది. అంతేకాదు డిజిటల్ పేమెంట్స్ రంగంలో కొత్త మార్కెట్‌కు తెరలేపింది. భవిష్యత్ కస్టమర్ల సంఖ్యను పెంచుకునేందుకు బ్యాంకులకు మార్గం ఏర్పడింది. మైనర్లను బ్యాంకింగ్ వైపునకు తీసుకురావడానికి ఫిన్ టెక్ కంపెనీలు, ఆర్థిక సంస్థలు పోటీపడడం ఖాయంగా కనిపిస్తోంది. తల్లిదండ్రులు/సంరక్షకుల ద్వారా మైనర్లకు బ్యాంక్ ఖాతా తెరిచే అవకాశం ఇప్పటికే ఉంది. అయితే మైనుర్లు వ్యక్తిగతంగా ఖాతాను నిర్వహించడం వల్ల గతంలో లేని పలు అదనపు ప్రయోజనాలు ఇప్పుడు ఉన్నాయి. సొంత ఖాతా ఉంటే యూపీఐ చెల్లింపులు సులభం అవుతాయి. అంతేకాదు, తరచూ చిన్నపాటి కొనుగోళ్లు జరిపే 14%-%18 ఏళ్ల పిల్లలు ఈ మార్పు వల్ల ప్రయోజనం పొందుతారు. స్కూల్ లేదా ట్యూషన్ క్లాస్ నుంచి ఇంటికి చేరేందుకు బైకులను యాప్‌ల ద్వారా బుక్ చేసుకోవడం, క్యాంటీన్‌లో ఆహారం, స్టేషనరీ కొనుక్కోవడం.. ఇలాంటి వాటికి వీలవుతుంది. దీనివల్ల మైనర్లు చేసే డిజిటల్ లావాదేవీలు మరింత పెరుగుతాయనేది సుస్పష్టం. కాగా, యువత రుణం అందుకోవడం, పెట్టుబడుల విషయంలో డిజిటల్ వేదికలు పెను మార్పులు తెచ్చాయి. చిన్నచిన్న రుణాలకు యువ కస్టమర్లు పెద్ద ఎత్తున ఫిన్ టెక్ కంపెనీలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల తలుపు తడుతున్నారు.

# వధేరా, శశాంక్ విధ్వంసం

## స్పోర్ట్స్

ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న పంజాబ్ కింగ్స్ భారీ స్కోర్ చేసింది. టాపార్డర్ విఫలమైనా.. యువకెరటం నేహల్ వధేరా(70) అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు పడినా.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(30)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో ఆఖర్లో శశాంక్ సింగ్(59 నాటౌట్), అజ్మతుల్లా ఒమర్‌జాయ్(21 నాటౌట్) విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను ఉతికారేస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. దాంతో, పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. జైపూర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ బౌలింగ్ ఎంచుకుంది. అయితే.. ఈసీజన్‌లో జోరు మీదున్న ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(9)ను తక్కువ స్కోర్‌కే ఔట్ చేసిన తుషార్ దేశ్‌పాండే రాజస్థాన్‌కు రెండో ఓవర్లోనే బ్రేకిచ్చాడు. కాసేపటికే ఈ మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన మిచెల్ ఓవెన్(0)ను క్వెనా మఫాకా డకౌట్ చేశాడు. అయినా సరే ప్రభ్‌సిమ్రన్ సింగ్(0) దూకుడుగా ఆడాడు. శ్రేయాస్ అయ్యర్(30) జతగా పంజాబ్ స్కోర్ బోర్డును ఉరికించాడు. అయితే.. దేశ్‌పాండే మరోసారి షాకిస్తూ ప్రభ్‌సిమ్రన్‌ను ఔట్ చేశాడు. దాంతో, పవర్ ప్లే 3.1 ఓవర్‌కే పంజాబ్ కీలకమైన 3 వికెట్లు కోల్పోయింది.

### దంచేసిన వదేరా

దేశ్‌పాండే విజృంభణతో34కే మూడు కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను అయ్యర్, నేహల్ వధేరా(70)లు ఆదుకున్నారు.




క్రీజులో కుదురుకున్నాక జోరు పెంచిన ఇద్దరూ బౌండరీలతో హడలెత్తించారు. దాంతో, 10 ఓవర్లకు పంజాబ్ స్కోర్ 97కు చేరింది. అయితే.. దంచికొడుతున్న అయ్యర్.. రియాన్ పరాగ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వత గేర్ మార్చిన వధేరా.. ఆకాశ్ మధ్వాల్ బౌలింగ్‌లో రెండో ఫోర్లతో అర్ధ శతకం సాధించాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్‌పై ఈ చిచ్చరపిడుగుకు ఇది రెండో ఫిఫ్టీ. ప్రమాదకరంగా మారిన వధేరాను ఆకాశ్ ఔట్ చేయగా రాజస్థాన్ బౌలర్లు ఊపిరి పీల్చుకున్నారు. కానీ, ఆ తర్వాత అజ్మతుల్లా ఒమర్‌జాయ్(21 నాటౌట్), శశాంక్ సింగ్(59 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. మఫాకా వేసిన 18 ఓవర్లో అజ్మతుల్లా రెచ్చిపోయాడు. 4, 6, 4 బాది 16 పరుగులు పిండుకున్నాడు. అనంతరం ఆకాశ్‌కు చుక్కలు చూపిస్తూ బౌండరీ బాదాడు అజ్మతుల్లా. 20 ఓవర్లో 6, 4 తో కలిపి 17 రన్స్ రావడంతో పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 219 రన్స్ చేసింది.

### 'ధోనీకి మాత్రమే రియల్ ఫ్యాన్స్.. మిగిలినందరికీ ఉన్నది పెయిడ్ ఫ్యాన్సే'





క్రికెటర్ల ఫ్యాన్ బేస్‌పై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. టీమిండియా దిగ్గజం ఎంఎస్ ధోనికి మాత్రమే నిజమైన అభిమానులు ఉన్నారని, మిగతా క్రికెటర్లందరికి ఉన్నది పెయిడ్ ఫ్యాన్సేనని భజ్జీ వివాదస్పద కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ, కేకేఆర్ మ్యాచ్ సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో హర్భజన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. కాగా ఐపీఎల్-2025 తర్వాత ధోనికి రిటైర్ అయ్యే ఆలోచన లేదని ఇప్పటికే తన నిర్ణయాన్ని సీఎస్‌కే యాజమాన్యానికి తెలియజేశాడని శనివారం వార్తలు వినిపించాయి. ఈ క్రమంలోనే హర్భజన్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. "ఎంఎస్ ధోని తను ఎప్పటివరకు ఆడాలనుకుంటే అప్పటి వరకు ఐపీఎల్‌లో కొనసాగుతాడు. ఒకవేళ సీఎస్‌కే యాజమాని నేనే అయితే ధోని విషయంలో వేరే నిర్ణయం తీసుకునేవాడిని. నా వరకు అయితే.. ధోనికి ఒక్కడికే అసలైన అభిమానులు ఉన్నారు. మిగిలిన క్రికెటర్లందరికి సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఉన్నారు. అందులో కూడా కొంతమంది పెయిడ్ ఫ్యాన్సే. వారి గురించి మాట్లాడటం అనవసరం. అటువంటి వారి మాట్లాడితే ఈ చర్చ పక్కదారి పడుతుంది" అని హర్భజన్ క్రిక్‌బజ్ షోలో పేర్కొన్నాడు. ఈ క్రమంలో హర్భజన్ అనుచిత వ్యాఖ్యలపై విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ధోనిని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఎంఎస్ ధోని దేశద్రోహి అంటూ ఎక్స్‌లో ప్రచారం చేస్తున్నారు.

### ప్లేఆఫ్స్‌పై దృష్టి.. ఢిల్లీ గేమ్‌ప్లాన్ ఛేంజ్.. ఓపెనర్‌గా ఆ బ్యాటర్!



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 18వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు నేడు కీలకమైన మ్యాచ్. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న గుజరాత్‌తో ఆ జట్టు ఆదివారం తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం ఢిల్లీకి ఎంతో అవసరం. ప్రస్తుతం ఆ జట్టు ఆరు విజయాలు.. 13 పాయింట్లతో పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో ఓడితే ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టమవుతాయి. దీంతో ఆ జట్టు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మిగతా మూడు లీగ్ మ్యాచ్‌ల్లో ఆ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఓపెనింగ్ చేయనున్నట్లు సమాచారం. ఆశించిన మేర పరుగులు రాకపోవడంతో.. బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులను ఆ జట్టు తీవ్రంగా పరిశీలిస్తోంది. ఇప్పటి వరకూ రాహుల్ ఒక్కసారి మాత్రమే ఓపెనింగ్ చేయగా.. రెండు సార్లు నంబర్ 3లో వచ్చాడు. మిగతా అన్ని మ్యాచ్‌ల్లో నంబర్ 4 లోనే బ్యాటింగ్ చేశాడు. ప్రస్తుతం ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకోవాలంటే.. టాప్ ఆర్డర్ మెరుగ్గా రాణించాలనీ.. అందుకే కేఎల్‌ను ముందుకు పంపించాలని జట్టు యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. పవర్‌ప్లే అవకాశాలను అతడు చక్కగా ఉపయోగించుకుంటాడని చెబుతున్నారు. మరోవైపు ఢిల్లీ ఇటీవల మ్యాచ్‌ల్లో పేలవ ప్రదర్శనలతో నిరాశపరుస్తోంది. సన్‌రైజర్స్‌తో వర్షం కారణంగా రద్దయిన మ్యాచ్‌లో.. ఢిల్లీ టాప్, మిడిలార్డర్ కుదేలైంది. ఇక ధర్మశాలలో మధ్యలోనే ఆగిపోయిన మ్యాచ్‌లో ఢిల్లీ బౌలర్లను.. పంజాబ్ ఓపెనర్లు ఉతికారేశారు. 10.1 ఓవర్లలోనే 122 పరుగులు చేశారు. దీంతో ప్లేఆఫ్స్ వేళ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలపై ఆ జట్టు మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం వచ్చింది. ఇక ఐపీఎల్‌కు విరామం రావడంతో స్వదేశానికి వెళ్లిపోయిన ఢిల్లీ ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ తిరిగి భారత్‌కు రాకూడదని నిర్ణయించుకోవడం ఢిల్లీకి పెద్ద ఎదురుదెబ్బ. ఈ సీజన్లో ఆ జట్టు తరఫున ఉత్తమ బౌలర్ స్టార్కే. అతడు 14 వికెట్లు తీశాడు. తాత్కాలికంగా ఐపీఎల్‌లో ఆడే అవకాశాన్ని దక్కించుకున్న బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఢిల్లీకి ఎలా ఉపయోగపడతాడో చూడాలి. ఇక ఈ మ్యాచ్‌లో గుజరాత్ విజయం సాధిస్తే.. అధికారికంగా ప్లేఆఫ్స్ బెర్త్ సొంతం చేసుకుంటుంది.



## ఇద్దరు హీరోయిన్లతో నవీన్ చంద్ర కొత్త చిత్రం

హీరో నవీన్ చంద్ర వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. ఈ మధ్య లెవన్ సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ టాలెంటెడ్ హీరో..తాజాగా మరో కొత్త సినిమాను ప్రకటించాడు. ఈ చిత్రానికి 'కరాలి'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. రాకేష్ పొట్టా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి మందలపు ప్రవల్లిక సమర్పణలో విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్ మీద మందలపు శివకృష్ణ నిర్మిస్తున్నారు. రాశీసింగ్, కాజల్ చౌదరి హీరోయిన్లు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి, రాజా రవీంద్ర వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిత్ర యూనిట్‌కు సాహు గారపాటి స్క్రిప్ట్‌ను అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి క్లాప్ కొట్టగా, శ్రీహర్షిణి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత గోరంట్ల రవికుమార్, యాస్పైర్ స్పేసెస్ మేనేజింగ్ డైరెక్టర్ తుమాటి నరసింహా రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నవీన్ చంద్ర మాట్లాడుతూ... 'కొత్త వారు కొత్త పాయింట్‌తో వచ్చినప్పుడు సినిమాలు నిర్మించేందుకు శివ గారి లాంటి ధైర్యం ఉన్న వాళ్లు ముందుకు రావాలి. 'కరాలి' అనే టైటిల్ ఎంత కొత్తగా, డిఫరెంట్‌గా ఉందో సినిమా కూడా అంతే కొత్తగా ఉంటుంది. ఇంత వరకు నేను చేయని ఓ డిఫరెంట్ యాక్షన్ డ్రామా. కాజల్ చౌదరి నటించిన 'అనగనగా' ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. మా సినిమాకు మంచి టీం దొరికింది. ఇంత వరకు నన్ను ఆడియెన్స్, మీడియా ఎంకరేజ్ చేస్తూనే వచ్చింది. ఈ మూవీని ఆడియెన్స్ అంతా ఎంజాయ్ చేసేలా రూపొందిస్తున్నామ'ని అన్నారు. 'నేను చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో నిర్మించేందుకు వచ్చిన శివ గారికి థాంక్స్. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని మేం చాలా నమ్మకంగా ఉన్నాం' అని చిత్ర దర్శకుడు రాకేష్ పొట్టా అన్నారు. నాకు స్క్రిప్ట్ చాలా నాకు నచ్చింది. నవీన్ చంద్ర గారి సినిమాలు, ఆయన ఎంచుకునే కథలు ఎలా ఉంటాయో చెప్పాల్సిన పని లేదు. మళ్లీ ఈ మూవీతో మంచి కథతో మీ అందరి ముందుకు రాబోతోన్నాం'అని హీరోయిన్ కాజల్ చౌదరి అన్నారు.

## తెలుగులో విజయ్ సేతుపతి 'ఏస్'


విజయ్ సేతుపతి హీరోగా, రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఏస్'. అరుముగ కుమార్ దర్శకత్వంలో 7సీఎస్ ఎంటర్‌టైన్మెంట్స్‌పై అరుముగ కుమార్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 23న విడుదల కానుంది. ఈ చిత్రం తెలుగు విడుదల హక్కుల్ని శ్రీ పద్మిణి సినిమాస్ దక్కించుకుంది. పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్‌పై బి. శివప్రసాద్ ఈ సినిమాని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనున్నారు. "ఏస్' కోసం ప్రముఖ ప్రొడక్షన్ కంపెనీలు పోటీ పడినా తెలుగు విడుదల హక్కులను మేము దక్కించుకోవడం సంతోషంగా ఉంది. ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు భాషల్లో ఈ నెల 23న రిలీజ్ చేయబోతున్నాం" అన్నారు బి. శివ ప్రసాద్.





## ఎట్టకేలకి తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చిన విశాల్.. త్వరలోనే లవ్ మ్యారేజ్

తమిళ నటుడు విశాల్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. పందెం కోడి చిత్రంతో ఆయన టాలీవుడ్ ప్రేక్షకులకి దగ్గరయ్యారు. ఇప్పటికీ వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తన ప్రతి సినిమాని తెలుగులో రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇటీవల మద గజ రాజా అనే కామెడీ చిత్రంలో నటించారు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. అయితే ఇటీవల విశాల్ పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు అనేక వార్తలు వచ్చాయి. అందుకు కారణం కొన్ని రోజుల క్రితం విశాల్ గుర్తు పట్టలేని విధంగా చాలా వీక్‌గా కనిపించి అందరికి షాక్ ఇచ్చారు. ఆ తర్వాత కోలుకున్న ఆయన మిస్ కువాగం, ట్రాన్స్‌జెండర్ బ్యూటీ కాంటెస్ట్ కు గెస్ట్ గా వెళ్లాడు. ఈవెంట్ జరుగుతున్న సమయంలో ఉన్నట్టుండి వేదికపైనే కుప్పకూలిపోయాడు విశాల్. ఆ సమయంలో విశాల్‌ని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తర్వాత మళ్లీ ఆ షోకు వెళ్లి ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. ఆహారం సరిగా తీసుకోకపోవడం వల్ల స్పృహ తప్పి పడిపోయారని, ఎండ, వేడి, ఉక్కపోతతో.. ఒక్కసారిగా నీరసం అయి అలా కుప్పకూలాడని అన్నారు. అయితే ప్రస్తుతం విశాల్ ఆరోగ్యంగానే ఉన్నాడు. ఇక విశాల్ పెళ్లి వార్తలు కొద్ది రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఆయన పెళ్లిపై స్పందించారు. విశాల్ మదురై మీనాక్షి అమ్మవారి దర్శనానికి వచ్చారు. "చెంగల్పట్టు జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్ పెళ్లి కోసం మదురై వచ్చా. మీనాక్షి అమ్మవారిని దర్శించుకోకుండా ఎలా వెళ్లగలను? అమ్మ ఇచ్చిన పట్టుచీరను అమ్మవారికి సమర్పించి దర్శనం చేసుకున్నాను అని చెప్పారు. ఇక నటుల సంఘం భవనం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యాకే పెళ్లి చేసుకుంటానని విశాల్ చెప్పారు. భవనం త్వరలో ప్రారంభం కానుండటంతో, తన పెళ్లి త్వరలో జరుగుతుందని ప్రకటించారు. కొంతకాలంగా ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నానని, ఆమెతో త్వరలో పెళ్లి జరుగుతుందని విశాల్ తెలిపారు. రెండు నెలల్లో నటుల సంఘం భవన నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్‌లో పెళ్లి జరుగుతుందని విశాల్ చెప్పారు.



## టాలీవుడ్ యువ దర్శకుడికీ లక్కీ ఛాన్స్?

ఒకప్పటితో పోలిస్తే సీనియర్ హీరోలు.. ప్రస్తుతం యువ దర్శకులతో పనిచేసేందుకే ఎక్కువ ఇష్టపడుతున్నారు. ట్రెండ్ కి తగ్గ స్టోరీలతో మూవీస్ చేస్తుండటమే ఇందుకు కారణం. ఇ?ప్పుడు అలా సూపర్ స్టార్ రజినీకాంత్.. ఓ తెలుగు యువ దర్శకుడితో కలిసి పనిచేయబోతున్నారనే న్యూస్ బయటకొచ్చింది. ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చేస్తున్న రజినీకాంత్.. మరోవైపు నెల్సన్ తీస్తున్న 'జైలర్ 2' కూడా చేస్తున్నారు. దీని తర్వాత ఇంకా ఎవరికీ కమిట్‌మెంట్ ఇవ్వలేదు. అలానే తెలుగు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ దగ్గర రజినీ డేట్స్ ఉన్నాయి. ఈ క్రమంలోనే రీసెంట్ గా వివేక్ ఆత్రేయ వెళ్లి ఆయనకు కథ చెప్పాడని తెలుస్తోంది.

2017లో 'మెంటల్ మదిలో' అనే సినిమాతో వివేక్ ఆత్రేయ దర్శకుడిగా పరిచయమయ్యాడు. తర్వాత 'బ్రోచేవారెవరురా' తీశాడు. నానితో అంటే సుందరానికీ, సరిపోదా శనివారం చిత్రాల?్ని తెరకెక్కించాడు. కేవలం నాలుగే సినిమాలు తీసిన అనుభవమున్న వివేక్.. ఒకవేళ రజినీతో మూవీ చేస్తే మాత్రం జాక్ పాట్ కొట్టినట్లే.

## విడుదలకు సిద్ధమైన సినిమాను ఆపేద్దామన్నారు.. కానీ

ఇంటర్నెట్ డెస్క్: తాను నటించిన ఓ సినిమాని విడుదల చేయకుండా ఆపేద్దామని నిర్మాతలు అనుకున్నారని విజయ్ దేవరకొండ తెలిపారు. సంగీత దర్శకుడి మార్పుతో సినిమాపై నమ్మకం కలిగి రిలీజ్ చేసినట్టు చెప్పారు. కొత్త మూవీ 'కింగ్డమ్' ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆ విషయాలు పంచుకున్నారు. ఆ చిత్రం మరేదో కాదు 'టాక్సీవాలా' "దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ 'టాక్సీవాలా' స్క్రిప్టు వినిపిస్తున్నప్పుడే బాగా నవ్వుకున్నా. వెంటనే సినిమా చేసేద్దాం అని చెప్పా. ప్రతి సన్నివేశం చిత్రీకరణ పూర్తయ్యాక మానిటర్‌లో అవుట్‌పుట్ చూసినప్పుడూ నవ్వులే. ఎడిటింగ్ పూర్తయింది. సినిమా విడుదలకు సిద్ధంగా ఉన్న సమయంలో.. నేను చెన్నైలో 'నోటా' మూవీ షూటింగ్‌లో ఉన్నా. 'టాక్సీవాలా' ఫైనల్ అవుట్‌పుట్ చూసిన నిర్మాతలు నాకు ఫోన్ చేసి వెంటనే హైదరాబాద్ రమ్మన్నారు. వాళ్ల వాయిస్‌లోని సీరియస్‌నెస్ అర్థమైంది. ఏం జరిగిందోనని టెన్షన్ పడ్డా. హైదరాబాద్ రాగానే అల్లు అరవింద్ గారిని కలిశా. 'ఇది వర్కౌట్ కాదు. ఆపేద్దాం. తదుపరి సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేద్దాం' అని అన్నారు. నేను షాక్ అయ్యా. మరోసారి చూద్దాం సర్ అని విజ్ఞప్తి చేశా. అలా సినిమా చూసిన నాకూ నవ్వు రాలేదు. సినిమా జానర్‌కు నేపథ్య సంగీతం పూర్తిభిన్నంగా ఉండడమే దానికి కారణం. 'నేను, దర్శకుడు మరో మ్యూజిక్ డైరెక్టర్‌ని సెట్ చేస్తాం. సమయం ఇవ్వండి' అని అరవింద్ సర్‌కి చెప్పా. సంగీత దర్శకుడు జేక్స్ బెజోయ్‌ని కలిసి సినిమా నేపథ్యం వివరించాం. అతడి నేపథ్య సంగీతం సినిమా విజయానికి కారణమైంది" అని విజయ్ పేర్కొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com